జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :177 పేజీలు 8 వెల : 5 మార్చి 13 గురువారం 2025




# మహిళాసాధికారిత టిడిపి పేటెంట్


**ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట**

**విద్యాఉద్యోగాల్లో 33శాతం రిర్వుషన్లు మా ఘనతే**

**తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు**

**డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు**

**మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎంచంద్రబాబు**



**అమరావతి:** తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తున్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు.

# బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలి




**బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని పలు పార్టీల ఎంపీలు డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 27% నుంచి 56%కి పెంచాలని కోరారు.**

**బీసీ మేధావుల సదస్సులో వక్తల డిమాండ్**

**బీసీల సమస్యలపై జరిగిన కార్యక్రమంలో ఎంపీలు ఆర్.కృష్ణయ్య, నాగరాజు, మస్తాన్‌రావు, వద్దిరాజు రవిచంద్ర, బీసీ సంఘాల నేతలు**

దిల్లీ: బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని పలు పార్టీల ఎంపీలు డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 27% నుంచి 56%కి పెంచాలని కోరారు. దిల్లీలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో బుధవారం జరిగిన బీసీ మేధావుల సదస్సులో పాల్గొన్న భాజపా ఎంపీ ఆర్.కృష్ణయ్య, తెదేపా ఎంపీలు బీద మస్తాన్‌రావు, బస్తిపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, కలిశెట్టి అప్పలనాయుడు, భారాస ఎంపీ వద్దిరాజు రవిచంద్రలు పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగాల ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని, పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 22% నుంచి 50%కి పెంచి రాజ్యాంగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రీమీలేయర్ నిబంధనను తొలగించాలని కోరారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి ప్రత్యేక పథకాలు రూపొందించాలన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తి నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. సదస్సులో తెలంగాణ, ఏపీ బీసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్‌కుమార్, ఎన్.మారేష్, దక్షిణాది రాష్ట్రాల ఓబీసీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లాలో ఘోర ప్రమాదం గ్యాస్ లీకై 9మందికి అస్వస్థత

అంబేద్కర్ కోనసీమ: కోనసీమ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మల్కిపురం మండలం కేశనపల్లి-గొల్లపాలెం మధ్య ఓఎన్‌జీసీ గ్యాస్ లీకై తొమ్మిది మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గ్యాస్ గ్యాథరింగ్ స్టేషన్‌లో ప్రమాదవశాత్తూ ఒక్కసారిగా గ్యాస్ లీక్ అయ్యింది. ఆ సమయంలో పదుల సంఖ్యలో కార్మికులు, సిబ్బంది అక్కడ ఉన్నారు. గ్యాస్ లీక్ కావడంతో ప్రమాద స్థలం నుంచి కొంతమంది పరుగులు తీయగా.. మరికొంతమంది లీకేజీని అరికట్టే ప్రయత్నం చేశారు.

అయితే వాసన గాఢంగా రావడంతో అది పీల్చి తొమ్మిది మంది స్పృహ కోల్పోయారు. బాధితులను తోటి సిబ్బంది హుటాహుటిన ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా, భారీగా గ్యాస్ వ్యాపించి స్థానికులు, సమీప గ్రామాల ప్రజలు సైతం ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న అమలాపురం ఆర్డీవో కొత్త మాధవి, రాజోలు సీఐ టీవీ నరేశ్ కుమార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీజేకీపై దర్యాప్తు చేపట్టారు. కాగా, గ్యాస్ లీక్ ఘటన గురించి తెలుసుకున్న స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళకు గురవుతున్నారు.






2వ

**తెలంగాణలో మండే కాలం ఎండల తీవ్రత పెరుగుతోంది వాతావరణశాఖ హెచ్చరిక**



2వ

**రైలు హైజాక్ ఘటన.. ఆపరేషన్ విజయవంతంగా ముగిసింది: పాక్ ఆర్మీ**

# త్రిభాషా విధానంపై మరోమారు అక్కసు



**అది బిజెపి విద్యావిధానం అని స్టాలిన్ విమర్శలు**

**చెన్నై:** జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రంపై తమిళనాడు సిఎం స్టాలిన్ మరోమారు అక్కసు వెళ్లగక్కారు. దీని అమలుపై కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు సర్కార్‌ల మధ్య కొంతకాలంగా తీవ్ర వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై డీఎంకే- భాజపా మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎన్‌ఈపీపై మరోసారి స్పందించిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కే. స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రవేశ పెట్టిన ఎన్‌ఈపీ.. విద్యా విధానం కాదు. అది భాజపా విధానం. భారత్‌ను అభివృద్ధి చేసే ఉద్దేశం వారికి లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా హిందీని వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే ఇది రాష్ట్రంలోని విద్యా వృద్ధిని సమూలంగా నాశనం చేస్తుంది. సామాజిక న్యాయం అందించే రిజర్వేషన్లను ఎన్‌ఈపీ అంగీకరించదు' అని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న స్టాలిన్ ఆరోపించారు. 'ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధిని ఎన్‌ఈపీ వ్యతిరేకిస్తుంది. 3, 5 తరగతులకు పబ్లిక్ బోర్డు పరీక్షలు నిర్వహించి.. విద్యార్థుల వడపోతకు భాజపా ప్రయత్నిస్తోంది. వృత్తి విద్యా పేరుతో కుల విద్యను ప్రవేశపెడుతోంది' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా.. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ అంశాన్ని లోక్‌సభలో డీఎంకే ఎంపీ లేవనెత్తారు. తమిళనాడు అధికార పార్టీ డీఎంకే తీరుపై కేంద్రం మండిపడుతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో డీఎంకే చెలగాటమాడుతోందని.. భాషా పరమైన వివాదాలు సృష్టించడమే వారు పనిగా పెట్టుకున్నట్లున్నారంటూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. మరోవైపు, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన అంశంపై కూడా ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. దీని ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని.. పార్లమెంట్‌లో సీట్ల సంఖ్య తగ్గుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# జగన్ హయాంలో 90శాతం ఫీజు రియంబర్స్‌మెంట్

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



చిత్తూరు: ఎన్నో ఆశలు పెట్టుకొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీసుకు వచ్చారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో 90 శాతం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పంపిణీ చేశారని.. ఇప్పుడు పిల్లలు కాలేజీలు మానేసి పంట పొలాలకు వెళ్తున్నారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వైసీపీ పోరు కొనసాగిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు పాలన చేస్తోందని, దీనికి పర్యవసానం చెల్లించక తప్పదని పెద్దిరెడ్డి హెచ్చరించారు. మారుతి నగర్లో వైసీపీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ఆవిష్కరించారు. 'వైసీపీ 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15వ ఏట అడుగు పెడుతోంది. ఎన్నో ఆశలు పెట్టుకొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీసుకువచ్చారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో 90 శాతం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పంపిణీ చేశారు. ఇప్పుడు పరిస్థితి అలా లేదు. పిల్లలు అందరూ కాలేజీలు నిపిలిపివేసి పంట పొలాలకు వెళ్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరు కొనసాగిస్తున్నాము. యువతకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేశారు, ప్రతి విద్యార్థికి పది నెలల్లో ముప్పై వేలు ఇవ్వాలి. మహిళా సంఘాల అకౌంట్స్ 50 శాతం నిర్వీర్యం అయిపోయాయి. ఈ ప్రభుత్వం కక్ష సాధింపు పాలన చేస్తోంది. దీనికి పర్యవసానం చెల్లించక తప్పదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పోరులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి' అని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

# తెలంగాణలో మండే కాలం

**హైదరాబాద్:** మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు

# రైలు హైజాక్ ఘటన.. ఆపరేషన్ విజయవంతంగా ముగిసింది: పాక్ ఆర్మీ

**పాకిస్థాన్‌లో రైలు హైజాక్ అయిన ఘటనలో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్ విజయవంతంగా ముగిసినట్లు పాక్ ఆర్మీ జనరల్ పేర్కొన్నారు.**

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో రైలు హైజాక్ అయిన ఘటనలో మొత్తం 21 మంది ప్రయాణికులతో పాటు నలుగురు పారామిలిటరీ సైనికులు మృతి చెందినట్లు పాక్ ఆర్మీ జనరల్ పేర్కొన్నారు. పాక్ భద్రతా బలగాల కాల్పుల్లో మొత్తం 33 మంది మిలిటెంట్లు మృతి చెందారని ఆర్మీ అధికార ప్రతినిధి, లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. రైలులో ఉన్న అందరు మిలిటెంట్లను భద్రతా బలగాలు హతమార్చాయని, ఆపరేషన్ విజయవంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన ప్రయాణికులను కాపాడామని వెల్లడించారు. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ వెళ్తున్న బలోచ్ లిబరేషన్ ఆర్మీ మిలిటెంట్లు రైలును హైజాక్ చేసిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన సమయంలో 9 కోచ్‌లలో మొత్తం 440 మంది ప్యాసింజర్లు ఉన్నారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని బీఎల్‌ఏ మిలిటెంట్లు ప్రకటించారు. దీంతో రంగంలోకి దిగిన బలగాలు విజయవంతంగా రైలును తమ నియంత్రణలోకి తీసుకున్నాయి.

చరిత్రలో రైళ్లు హైజాక్ అయ్యాయి..!

రైలు హైజాక్ ఘటనకు సంబంధించి లెఫ్టినెంట్ జనరల్ షరీఫ్ ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడారు. "మార్చి 11న మధ్యాహ్నం 1 గంట సమయంలో బలోచ్ మిలిటెంట్లు రైల్వే ట్రాక్ పేల్చేసి రైలును తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ ప్రాంతమంతా కష్టతరమైన భూభాగం. మిలిటెంట్లు ప్రయాణికులను రక్షణ కవాచాలుగా ఉపయోగించుకున్నారు. వెంటనే ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, ఫ్రాంటియర్ కార్ప్స్, స్పెషల్ సర్వీస్ గ్రూప్ కమాండోస్‌తో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాం. ఈ ఆపరేషన్ సమయంలో మిలిటెంట్లు అఫ్ఘాన్‌లోని తమ సహాయకులు, సూత్రధారులతో శాటిలైట్ ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు చర్చలు జరిపారు. ప్రయాణికులను రక్షణ కవచాలుగా ఉంచుకోవడంతో ఈ ఆపరేషన్ ముగించడానికి సమయం పట్టింది. మంగళవారం సాయంత్రానికి 100 మంది ప్యాసింజర్లను సురక్షితంగా కాపాడాం. ఇక బుధవారం మిగిలిన మొత్తం ప్రయాణికులను కాపాడాం. ఈ ఆపరేషన్ అత్యంత కచ్చితత్వంతోపాటు, జాగ్రత్తగా చేయాల్సి వచ్చింది.

ఆత్మాహుతి బాంబర్లను మొదట స్నిపర్స్ చంపేశారు. అనంతరం ఒక్కో కంపార్ట్‌మెంట్‌లోని టెర్రరిస్టులను హతమారుస్తూ వచ్చాం. తమ ఆరరేషన్ సమయంలో ప్రయాణికులకు ఎవరికి ఏం జరగలేదు. ప్రస్తుతం ఘటన ప్రాంతంలో మిలిటెంట్లు ఎవరూ బతికిలేరు. అయితే బాంబు నిర్వీర్య దళం రైలును చెక్ చేస్తోంది. తమ ఆపరేషన్ కొనసాగుతున్న సమయంలో పారిపోయిన ప్రయాణికులను ఒక్కదగ్గరికి చేర్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మిలిటెంట్లు, వారికి సహాయం చేసేవారు ఎక్కడున్నా వదిలేదు లేదు. పాకిస్థానీయులను లక్ష్యంగా చేసుకునే ఏ విదేశీ శక్తుల ఆటలు సాగనివ్వం" అని పేర్కొన్నారు. రైలు హైజాక్ ఘటన తమ భద్రత పరిస్థితినే పూర్తిగా మార్చివేసిందని షరీఫ్ తెలిపారు.

# దవలవారీగా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు

**ఫీజుల చెల్లించకుండా బకాయి పెట్టిన జగన్ ప్రభుత్వం**

**మండలిలో స్వల్పకాలిక చర్చలో మంత్రి లోకేశ్ హామీ**

అమరావతి: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పీజీ విద్యార్థులకు గత ప్రభుత్వం తొలగించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తిరిగి తీసుకువస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వమే బకాయిలు పెట్టిందని, దీనిపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేశారు. సభలో చర్చించకుండా వైకాపా సభ్యులు బయటకు వెళ్లిపోయి తోకముడిచారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖలో సంస్కరణలపై శాసన మండలిలో స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. ఈ

సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. జీవో 117 వల్ల 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లపై గతంలో పెట్టిన కేసులన్నింటినీ మాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. టీచర్లకు యాప్‌ల భారం తగ్గిస్తున్నామని, నోట్ బుక్‌లు, పుస్తకాలు, బెల్టులు, బ్యాగ్‌లు, చిక్కీల పైనా గత సీఎం జగన్ తన ఫొటో ముద్రించుకోగా.. ఇకపై ప్రభుత్వ ముద్రతోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ రంగుల్లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కిట్లు ఇస్తామన్నారు. పిల్లలకు యూనిఫాంలు మార్చి.. నాణ్యమైనవి ఇస్తున్నామన్నారు. భారం లేకుండా పుస్తకాల సంఖ్య తగ్గించినట్లు తెలిపారు. పుస్తకాలు, బ్యాగ్‌లపై ప్రభుత్వ లోగో ఉంటుంది కానీ, సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఫొటోలు ఎక్కడా పెట్టలేదన్నారు. రాబోయే 5 ఏళ్లలో చిక్కీల కింద రూ. 240 కోట్లు, కోడి గుడ్లపై రూ.144 కోట్లు ప్రభుత్వం సేవ్ చేస్తుందని, చాలా పారదర్శకంగా టెండర్లు పిలిచి ప్రభుత్వ సొమ్ము ఆదా చేశామన్నారు. ప్రతి గ్రామానికి మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేయాలనేది లక్ష్యమన్నారు. 1 క్లాస్ 1 టీచర్ విధానాన్ని అమలు చేయాలన్నది లక్ష్యమని, కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ మానిటరింగ్ చేస్తామన్నారు. పుస్తకాల్లో ప్రతి ఛాప్టర్‌కు క్యూఆర్ కోడ్ అమలు చేస్తున్నామన్న లోకేశ్.. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' గా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అమరావతిలో ప్రపంచస్థాయిలో టీచర్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీనియారిటీ జాబితాను ప్రకటించామని, జాబితాపై అభ్యంతరాలు తీసుకున్న తర్వాత ఆన్‌లైన్ చేస్తామన్నారు. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్టును అమలు చేస్తామని, డీఎస్సీ నోటిఫికేషన్ తప్పకుండా విడుదల చేస్తామన్నారు. ఈ ఏడాదిలోపే ఉపాధ్యాయులను నియమించే బాధ్యత తీసుకుంటామన్నారు.

# గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు

**గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్,: గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్దాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు.

# మండలిలో వాయిదా తీర్మానాల గొడవ

అమరావతి: ఏపీ శాసనమండలి సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభం కాగానే వాయిదా తీర్మానలపై చర్చకు వైకాపా పట్టుబట్టింది. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో ఛైర్మన్ పదినిముషాలు సభను వాయిదా వేశారు. సభ మొదలైన వెంటనే వైసీపీ సభ్యుల ఆందోళనలతో గందరగోళ పరిస్థితి నెలకొంది. మండలిలో విద్యారంగ సమస్యలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ మోషేన్‌రాజు తిర్కరించారు. దీంతో వాయిదా తీర్మానంపై చర్చకు వైసీపీ సభ్యులు

పట్టుబట్టారు. నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన , ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులపై నినాదాలు చేశారు. అంతే కాకుండా ఛైర్మన్ పోడియం వద్దకు దూసుకెళ్లి ప్లకార్డులతో నిరసనకు దిగారు వైసీపీ ఎమ్మెల్సీలు. దీంతో సభలో రచ్చ చోటు చేసుకుంది. వైసీపీ ఆందోళనపై మండలిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ విద్యారంగం తీరు

**ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు**

**విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం**

**లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి**

**గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం**

**అధికారంలోరి రాగానే 55 రోజుల్లో నియామకాలు**

**ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్**



**హైదరాబాద్:** తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు. ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రేచర్ స్ట్రేచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడు తున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

**17,18 తేదీల్లో బిసి రిజర్వేషన్లపై చర్చ**

**19న బడ్జెట్..21,22 తేదీల్లో చర్చ**

**బిఎఎసి సమావేశంలో నిర్ణయం**



హైదరాబాద్,: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరగనుంది. 21న బడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.

# రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్

అమరావతి: రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన అప్పుల రెడ్డి వైఎస్ జగన్.. రాష్ట్ర వైద్య విద్యను కూడా భ్రష్టు పట్టించారంటూ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం ఏపీకి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, గ్రాంట్లు, రుణ రూపంలో రూ. 4900 కోట్లిచ్చిందన్నారు. చేతకాని నాటి సీఎం జగన్ పులివెందులతో సహా, ఒక్క కాలేజీకి కూడా కావలసిన వసతులు పూర్తి చెయ్యలేదన్నారు. ఈ మేరకుమాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. జగన్‌ను అప్పుల రెడ్డి అని సంభోదిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు ఏపీ మంత్రి. ఖర్చు పెట్టాల్సిన మొత్తం రూ. 8,480 కోట్లలో కేవలం 15? మాత్రమే నాలుగేళ్లలో ఖర్చు చేశారని తెలిపారు. మిగిలిన నిధుల్ని జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. దాని కారణంగా రాష్ట్రం 2500 మెడికల్ సీట్లు మూల్యంగా చెల్లించాల్సి వచ్చిందన్నారు. ÷ూష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే జగన్ కుట్ర అర్థమవుతోందన్నారు. 5 మెడికల్ కాలేజీలలో అరకొర మౌలిక వసతులతో, కేవలం పేరు కోసం ఆర్భాటంగా తరగతులు ప్రారంభించారని విమర్శించారు. చదువు చెప్పడానికి అధ్యాపకులు లేరు.. సేవలందించడానికి నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది లేరన్నారు. బాలికలు ఉండడానికి వసతి భవనాల్లేవన్నారు. పులివెందుల కళాశాలకు ప్రజాధనం రూ.300 కోట్లు ఖర్చు పెట్టిన జగన్, మదనపల్లిలో రూ.500 కోట్లకు గాను రూ.30 కోట్లు కుడా ఖర్చు పెట్టలేదన్నారు. నర్సీపట్నంకు కేవలం 2 శాతం నిధులు, పాలకొల్లు కాలేజీకి సున్నా నిధులు ఖర్చు పెట్టారని మండిపడ్డారు. అన్ని మెడికల్ కాలేజీల పరిస్థితి ఇదే అని తెలిపారు. గిరిజన ప్రాంతంలో పార్వతీపురం కాలేజీ పట్ల చిత్తశుద్ధి లేని గత ప్రభుత్వం టెండర్లు కూడా పిలువలేదన్నారు. నిధులు ఖర్చు పెట్టకుండా, భవనాలు నిర్మించకుండా, బోధనా సిబ్బందికి నోటిఫికేషన్ ఇవ్వకుండా మెడికల్ కాలేజీలెలా ప్రారంభించాలని ప్రశ్నించారు. ఎలా నాణ్యమైన వైద్యవిద్యను బోధించాలని నిలదీశారు. నాలుగేళ్లలో గుర్రం నాడా మాత్రం తెచ్చి, ఏడాదిలో గుర్రం ఎందుకు తేలేదని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. మాజీ సీఎం చేతకానితనం ఇవాళ వైద్యవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు శాపంలా మారిందన్నారు. మరీ ముఖ్యంగా జీవో 108 తెచ్చి పేదలకు ప్రభుత్వ కళాశాలల్లో రూ.15,000 లకు అందాల్సిన వైద్యవిద్యను రూ. 25 లక్షల దాకా పెంచిన పేదల వ్యతిరేకి పెత్తందారు జగన్ అని దుయ్యబట్టారు. మెడికల్ కాలేజీ పురోగతి చూసినా ఏమున్నది గర్వకారణం, సమస్త కాలేజీలు పునాదులకే పరిమితమని.. ఇదీ నాలుగేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకమంటూ విరుచుకుపడ్డారు. మదనపల్లి, ఆదోని, అమలాపురం, బాపట్ల, పెనుకొండ, పాలకొల్లు వైద్య కళాశాలల పురోగతి చూస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. వీటిలో వైద్యవిద్యను ఎలా చెప్పాలో జగన్‌మోహన్ రెడ్డే చెప్పాలని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు.

## దొంగలు కాదు..ఘరానా దొంగ పన్నాగం

**చిత్తూరు:** చిత్తూరులో కాల్పుల ఘటనలో కీలక మలుపు చోటు చేసుకుంది. ఓ ప్రముఖ వ్యాపారి ఇంట్లో మరో ప్రముఖ వ్యాపారి దోపిడీకి పన్నాగం పన్నినట్లు పోలీసులు గుర్తించారు.

చిత్తూరులోని గాంధీరోడ్డులో ఉదయం కాల్పులు కలకలం సృష్టించాయి. లక్ష్మీ సినిమా హాల్ సమీపంలో ఉన్న పుష్ప కిడ్స్ వరల్డ్ యజమాని చంద్రశేఖర్ ఇంట్లోకి దొంగల ముఠా చొరబడింది. రెండు తుపాకులతో వారు గాల్లోకి కాల్పులు జరిపారు. యజమాని అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడికి చేరుకుని ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. తుపాకులు, బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో యజమాని చంద్రశేఖర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. చంద్రశేఖర్ ఇంట్లో దోపిడీకి ఎస్ఎల్‌వీ ఫర్నీచర్ యజమాని ముఠాను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. కర్ణాటక, ఉత్తారాదికి చెందిన దుండగులు ఈ ముఠాలో సభ్యులుగా ఉన్నారు. రబ్బర్ బు÷-లలెట్లు వినియోగించే తుపాకులతో ఇంట్లో దోపిడీకి యత్నించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. రెండున్నర గంటల పాటు ఆపరేషన్ నిర్వహించారు. దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు.

## బస్సులు ఢీకొన్నప్రమాదంలో ఇద్దరు మృతి

అమరావతి:అన్నమయ్య జిల్లా రాయల్పాడు సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని ఇద్దరు మృతి చెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిప్రమాదంలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటం.. 40 మందికి తీవ్ర గాయాలు కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన మంత్రిక్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యాధికారులకు

సూచించిన మంత్రి ప్రమాద ఘటనపై జిల్లా అధికారులను ఆరా తీసిన మంత్రిఇటువంటి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.

జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్




# మోడీకి ప్రత్యమ్నాయం ఏదీ!

దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మానాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసరమైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణతి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢిల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడింది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తిరుగులదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచేసిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢిల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవినీతి మరకలు అతడిని అథఃపాతాళానికి తొక్కేశాయి. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు. ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయోజనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. ఆలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించుకోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి. కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు. అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువ రించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిందనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుఉకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలసివచ్చే అంశగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్బంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యమ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రింకోర్టు నోటీసులు..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పదిమంది ఫిరాయింపు ఎంఎల్‌ఏల అనర్హతవేటు విషయంలో కీలకపరిణామం చోటుచేసుకున్నది. అదేమిటంటే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావు కు సుప్రింకోర్టు నోటీసులు జారీచేసింది.

ఎన్నిరోజుల్లో ఫిరాయింపు ఎమ్మెల్యే ల, అనర్హత పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో చెప్పాలని సుప్రింకోర్టు నోటీసుల్లో స్పష్టంగా కోరింది. నోటీసులకు ఈనెల 25వ తేదీలోగా సమాధానం చెప్పాలని కూడా సుప్రింకోర్టు ఆదేశించింది. తాజాగా సుప్రింకోర్టు జారీచేసిన నోటీసులకు స్పీకర్ గడ్డం ఏమని సమాధానం చెబుతారనే విషయం ఇపుడు ఆసక్తిగా మారింది. 2023లో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ తరపున గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు అధికారపార్టీలోకి ఫిరాయించిన విషయం తెలిసిందే.

నిజానికి ఫిరాయింపుల రాజకీయానికి తెరలేపిందే కేసీఆర్ 2014లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్లల్లో టీడీపీ, కాంగ్రెస్ కు చెందిన 23 మంది ఎంఎల్‌ఏలు, 18 మంది ఎంఎల్సీలు, నలుగురు ఎంపీలను బీఆర్ఎస్ లోకి లాగేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. తాను అధికారంలో ఉన్నపుడు యధేచ్చగా ఫిరాయింపులకు పాల్పడిన కేసీఆర్ ప్రతిపక్షంలోకి రాగానే అవే ఫిరాయింపులకు రేవంత్ పాల్పడటాన్ని మాత్రం తట్టుకోలేకపోతున్నారు. అందుకనే బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పదిమంది ఎంఎల్‌ఏలపై వెంటనే అనర్హత వేటువేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టుల్లో కేసులు వేశారు. మొదట బీఆర్ఎస్ వేసిన కేసును హైకోర్టు కొట్టేసింది. అసెంబ్లీ స్పీకర్ వ్యవస్థ అధికారాల్లో జోక్యం చేసుకునేదిలేదని హైకోర్టు స్పష్టంగా తేల్చేసింది. కాకపోతే అనర్హత వేటు విషయంలో ఏదో ఒక నిర్ణయం తొందరగా తీసుకోమని మాత్రం స్పీకర్ కార్యాలయానికి సూచించింది.

హైకోర్టులో తాము ఆశించినట్లుగా తీర్పురాకపోవటంతో వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రింకోర్టులో పిటీషన్ దాఖలుచేశారు. స్పీకర్ అధికారాల్లో తాము జోక్యంచేసుకుని శాసనవ్యవస్థ అధికారాల్లోకి జొరబడేందుకు హైకోర్టు నిరాకరించింది. అందుకనే కేటీఆర్ తాను సుప్రింకోర్టులో కేసు వేయటమే కాకుండా పార్టీకి చెందిన మరో ఇద్దరు ఎంఎల్‌ఏలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో కూడా కేసులు దాఖలుచేయించారు. బీఆర్ఎస్ ఎంఎల్‌ఏలు దాఖలుచేసిన కేసులపైన సుప్రింకోర్టు విచారణ చేస్తోంది. విచారణలో భాగంగానే బుధవారం స్పీకర్ కు సుప్రింకోర్టు నోటీసులు జారీచేసింది. మరి నోటీసులకు స్పీకర్ ఏమని సమాధానం ఇస్తారో చూడాలి.

**స్పీకర్ చర్యపై సర్వత్రా ఉత్కంఠ:**

సుప్రింకోర్టు నోటీసుల జారీనేపథ్యంలో స్పీకర్ ఏమిచేస్తారనే విషయంపై సర్వత్రా ఉత్కంఠ పెరిగిపోతోంది. అసెంబ్లీ సెక్రటేరియట్ వర్గాల సమాచారం ప్రకారం స్పీకర్ అధికారాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకునేందుకు లేదు. ఎంఎల్‌ఏల అనర్హతపై పలానా సమయంలోగా లేదా ఇంత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ రూల్ బుక్ లో ఎక్కడా లేదు. స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం పార్టీలకు, ఎమ్మెల్యేలకే కాదు చివరకు కోర్టులకు కూడా లేవు. అయితే ఏ విషయంలో అయినా స్పీకర్ నిర్ణయం తీసుకుంటే దాన్ని చాలెంజ్ చేస్తు ఎవరైనా కేసు వేస్తే దాన్ని సమీక్షించే అధికారాలు కోర్టులకు ఉన్నాయి. ఇదే విషయం లోక్ సభ స్పీకర్ గా పనిచేసిన సోమ్ నాథ్ చటర్జీ హయంలో నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో ఫిరాయింపు ఎంపీల విషయంలో చటర్జీ తొందరగా నిర్ణయం తీసుకోవటంలేదని కొందరు ఎంపీలు సుప్రింకోర్టులో పిటీషన్ వేశారు. పిటీషన్ ఆదారంగా లోక్ సభ స్పీకర్ ఆధ్వర్యంలో రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్లతో సమావేశం నిర్వహించారు.

పార్లమెంటు, అసెంబ్లీల స్పీకర్ల నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకునేందుకు లేదని సమావేశంలో తీర్మానించారు. అదే తీర్మానాన్ని చటర్జీ రాష్ట్రపతి ద్వారా సుప్రింకోర్టు చీఫ్ జస్టిస్ కు పంపారు. ఆ తర్వాత ఏమైందో తెలీదు కాని ఫిరాయింపు ఎంపీల అనర్హత వేటువిషయంలో కోర్టులో విచారణ జరగలేదు. ఇక ఏపీ, తెలంగాణ విషయానికి వస్తే 2014-19 మధ్య చంద్రబాబునాయుడు 2014-2023 మధ్య కేసీఆర్ యధేచ్చగా ఫిరాయింపులకు పాల్పడ్డారు. ఫిరాయింపులకు వ్యతిరేకంగా ఏపీలో వైసీపీ, తెలంగాణలో టీడీపీ, కాంగ్రెస్ వేసిన కేసుల విషయంలో హైకోర్టు సీరియస్ గా స్పందించని విషయాన్ని సెక్రటేరియట్ వర్గాలు గుర్తుచేస్తున్నాయి.

గతంలో స్పందించని కోర్టులు ఇపుడు స్పందించకూడదని ఏమీలేదు. కాకపోతే స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నదే ఇప్పుడుప్రశ్న. సుప్రింకోర్టు జారీచేసిన నోటీసులపై స్పీకర్ స్పందించకపోయినా, లేదా శాసనవ్యవస్థ అధికారాల్లోకి న్యాయవ్యవస్థ జొరబడకూడదనే విషయాన్ని గుర్తుచేస్తు నోటీసులకు సమాధానం ఇచ్చినా సుప్రింకోర్టు ఏ విధంగా స్పం%ో

# మతోన్మాదులు కేవలం ముస్లిం మైనార్టీలే లక్ష్యం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

రాయచోటి లో జరిగిన ఘటనపై పునర్విచారణ జరిపించాలని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ గారిని ఈరోజు కలిసి వివరాలు వెల్లడించిన ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సలావుద్దీన్, ముస్లిం సమైక్యవేదిక కడప జిల్లా అధ్యక్షులు షేక్ ఆరీఫుల్ల, అలాగే జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరు వాళ్ళ భాష అలియాస్ హుస్సేన్ వల్లి. అనంతరం ప్రజా నాయకులు సామాజిక కార్యకర్త జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మీడియా ముందర మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల మీద దాడులు నిత్య కృత్యంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరమ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష విరమణ సమయంలో ఉద్దేశపూర్వకంగా కొన్ని మతోన్మాద శక్తులు కుట్ర పన్ని మస్జిద్ ప్రార్థన సమయం లో



నినాదాలు చేస్తూ ముస్లిం యువకులను రెచ్చగొట్టి వారితో అకారణంగా గొడవకు దిగడమే కాక వారిపై దాడులకు తెగబడ్డారన్నారు. అలాగే కొంతమంది మైనర్ యువకులను సైతం కేసుల్లో ఇరికించటం జరిగిందని ఆవేదనను వ్యక్తం చేశారు. కొంతమంది మతోన్మాదులు కేవలం ముస్లిం మైనార్టీలే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నా రని అలాంటి వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించి అమాయకులైన ముస్లిం యువతను బేషరతుగా విడుదల చేయాలని ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే పునర్విచారణ జరిపించాలని మీడియా ముఖంగా ఆయన డిమాండ్ చేశారు.

# న్యూఢిల్లీ అంబేద్కర్ ఆడిటోరియం లో జరిగిన బిసి మేధావుల సదస్సు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలి బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు మరియు పార్లమెంట్లో మహిళా బిల్లు పెట్టాలి, బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి జన గణ లో బీసీ కులగన జరిపించాలి కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ కల్పించాలి, బీసీ మేధావుల సదస్సుకు ముఖ్య అతిథులు పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య. బీద మస్తాన్ రావు, కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు నాగరాజు, రాజ్యసభ సభ్యుడు వద్ది రవిచంద్ర, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి రాకుండా చేతిపంపులకు మరమ్మతులు

**కౌతాళం ఉదయం న్యూస్**



రాబోయే రోజుల్లో గ్రామం లో ఉన్న కాలనీలో నీటి ఏద్ద డి సమస్యలు రాకుండా చేతి బోరింగ్ పంపులకు మరమ్మతులు చేయించమని గ్రామ సర్పంచ్ పాదినకర్ తెలిపారు. మంగళవారం శివప్ప నగర్, హనుమాన్ నగర్ మరియు ఎంపీపీస్ రాజనగర్ స్కూల్ నందు చెడి పోయినా మూడు చేతి పంపు ( బోరింగ్) లను ఎంపీపీ అంబ్రేష్, కోప్షన్ నంబర్ మాబుసబ్ మరియు వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఎంపీడీవో ఇంచార్జ్ సత్యన్న, నాగ మల్లయ్య చేతి పంపు బోర్లను మరమ్మతులు కొరకు మండల అధికారులు దృష్టి కి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య రాకుండా చేతిపంపులను సర్పంచ్ దగ్గరుండి రిపేర్ చేయించారు. ప్రజలకు కూడా వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటిని వృథా చేయకూడదని ప్రజలకుసూచించారు.

# దేవాదాయ శాఖలోకి కాశీనాయన ఆశ్రమం..?

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం కాశీనాయన ఆశ్రమంలో కూల్చివేతలపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. 'ఆశ్రమం అటవీ ప్రాంతంలో ఉంది. అటవీ శాఖ నిబంధనలు సంక్లిష్టంగా ఉన్నాయి. దురదృష్టవశాత్తు ఆ శాఖ అధికారులు నిర్మాణాలను కూల్చివేశారు. కాశీనాయన ఆశ్రమాన్ని దేవాదాయ శాఖలోకి తీసుకోవాలని ఆదినారాయణ రెడ్డితో పాటు ఇతర %మీూా%ల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. సీఎంతో చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటాం' అని ఆనం ప్రకటించారు.లి

# ఘనంగా విద్యార్థులు సరస్వతి పూజ



**పత్తికొండ నూర్:(ఉదయం న్యూస్)**

పత్తికొండ స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ ఆధ్వర్యంలో నేడు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సరస్వతి పూజ ఘనంగా జరుపుకున్నారు అదేవిధంగా 9వ తరగతి విద్యార్థినిలు పదవ తరగతి వారికి వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భ్రమరాంబ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు నిర్భయంగా పండుగ వాతావరణం లో రాయాలన్నారు పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వదించారు. అదేవిధంగా భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదవాలని ,మీ తల్లిదండ్రులకు ,మీరు చదివిన ఈ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యా తులు ,తీసుకుని రావాలని ఆమె తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

# కనీసం 20రోజులు అసెంబ్లీ నడపాలని డిమాండ్ చేశాం:ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలి ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్ ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని లేవనెత్తాం.

బిల్లులు చెల్లింపుకు 20% కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరాం రైతాంగ సమస్యలు, తాగు, సాగు నీటి సమస్యలపై, ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోవటంపై చర్చించాలని కోరాం.

సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలిపోవడం, పెద్దవాగు కొట్టుకుపోవడం, వట్టెం పంప్ హౌస్ మునిగిపోవడం, ఎస్ ఎల్ బి సి టన్నెల్, కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశాం. కృష్ణా నదీ జలాల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని దీనిపై సభలో చర్చించాలని చెప్పాం బీఏసీ సమావేశం తర్వాత హారీష్ రావు చిట్ చాట్.

# గ్రామంలో పొలంపిలుస్తోంది

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని కొలుములపేట గ్రామంలో పొలంపిలు స్తొంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ సజ్జ మరియు వేరుశనగ పంటలో ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.అధిక నత్రజని ఎరువుల వాడకం వలన పురుగి మరియు తెగుళ్ళ బెడద ఎక్కువగా ఉంటుందని సమతుల్య ఎరువుల యాజమాన్యం చేపట్టి నేల ఆరోగ్యం మరియు పంటలను కాపాడాలని తెలిపారు. అదే విధంగా రబీ పంట కాలానికి సంబంధించి ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తి అయినందున గ్రామ సభ నిర్వహించి ఈ పంటలో ఏమైన తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి శు క్రవారంలోపు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సరిచేసుకోవాలని కోరడమైనది. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉదయం

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భక్తులకు పూర్తి హామీ



బద్వేలు ఉదయం ప్రతినిధి

అటవీ భూములు, టైగర్ జోన్ నిబంధనల కారణంగా కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం, నల్లమలలోని కాశీనాయన ఆశ్రమం అన్నదాన సత్రాన్ని అటవీ శాఖ అధికారులు కూల్చివేయడం బాధాకరం. అటవీ నిబంధనలు ఉన్నా, భక్తుల మనోభావాలు గౌరవించి, అన్నదాన కార్యక్రమాలు జరిగే భవనాలను కూల్చకుండా ఉండాల్సింది. ఈ కూల్చివేతలకు ప్రభుత్వం తరఫున నేను క్షమాపణ చెబుతున్నాను. కూల్చివేతకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. వీలైనంత త్వరగా నా సొంత నిధులతో అదే చోట అన్నదాన సత్రం పునర్నిర్మిస్తాను.

## వికలాంగులకు ఇంటి స్థలం మూడు ఎకరాల సాగుభూమి ఇవ్వాలి. ఆఫీసుల చుట్టూ తిరిగిన కరుణించని అధికారులు.

బద్వేలు ఉదయం ప్రతినిధి



సరైన సహకారం లేక నిర్భాగ్యులైన దుర్భర జీవితం గడుపుతున్న వికలాంగులకు ఇంటి పట్టాలు సాగు భూములు ఇవ్వలేని అధికారుల వైఖరి మార్చుకోకపోతే చరిత్ర హీనులు అవుతారని వికలాంగుల ఇండ్ల స్థలాల సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు. బుధవారం బుధవారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు ఇంటి స్థలాలు సాగు భూములు ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగులు ఎన్నో స్థానాల పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎం రమణ షేక్ కదిరుల్ల, నాయకులు మురళి వెంకటసుబ్బయ్య ప్రసన్న ఖాదర్ బాషా గురయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు మాకు ఇంటి స్థలాలు సాగు భూములు కేటాయించండి అని కార్యాలను చుట్టూ అధికారాల చుట్టూ ప్రదర్శనలు చేసిన మా గోడును పట్టించుకోకపోవడం శోషనీయమని వారు పేర్కొన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 17న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి 400 50 పై సిలువ అప్లికేషన్లు అప్పుడు ఏఓ గారికి ఇచ్చామని వాటిపైన ఇప్పటికీ అధికారులకు స్పందన లేకపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఆర్డీవో గారు చొరవ తీసుకొని మేము పెట్టిన అప్లికేషన్లకు వెంటనే ఎంక్వయిరీ జరిపి మాకు ఇంటి స్థలాలు సాగుభూములు ఇవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

## "మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత" జిల్లా ఎస్పీ

ఉదయం న్యూస్ వనపర్తి వనపర్తి జిల్లా




రావుల గిరిధర్ ఐ.పీ.ఎస్మానవ హక్కుల పరిరక్షణ అంటే ప్రజలకు రాజ్యాంగం చట్టం ద్వారా కల్పించిన హక్కులను కాపాడటం అనీ,మానవ హక్కులు అనేవి జాతి, లింగం, మతం, భాష జాతీయత వంటి వాటితో సంబంధం లేకుండా ప్రతిఒక్కరికి జన్మత సంక్రమించే హక్కులుగా భావించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ.పీ.ఎస్ అన్నారు. వనపర్తి మార్చి-11: మంగళవారం రోజు జిల్లా కేంద్రంలోని తరుణి ఫంక్షన్ హాల్లో మానవ హక్కుల పరిరక్షణ మరియు బాధ్యతలకు గురించి అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ..మానవ హక్కుల పరిరక్షణకోసం భారతదేశంలో జాతీయ మానవ హక్కుల కమీషన్ ఉందని ఆయన తెలియజేసారు. మానవ హక్కుల పరిరక్షణకు చట్టాలు రూపొందించడం జరిగిందని, మానవు హక్కుల పరిరక్షణ బిల్లు 2019లో ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలుపారు.భానిసత్వం హింస నుండి స్వేచ్ఛ, అభిప్రాయ వ్యక్తీకరణ స్వేచ్ఛ, పని, విద్యహక్కులు, సమానత్వం న్యాయంకోసం పోరాటం చేయడమే మానవహక్కుల పరిరక్షణగా భావించాలని ఆయన తెలియజేసారు.నేడు విద్యాలయాలు అంటే చదవడం రాయడం నేర్పే స్థలంగా అనుకుంటున్నాం.సమగ్ర అనుభవానికి సంబంధించిన విషయాలను నైపుణ్యాలను నేర్పేదే విద్యాలయాలుగా భావించాలని విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సమాజ పరిణామాలను గ్రహించాలని మానవ హక్కులను బాధ్యతలను తెలుసుకొవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఇంచార్జ్ కొమ్ము అగిరప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోచయ్య, రాష్ట్ర కార్యదర్శి జిటి శ్యామ్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు సి. విశ్వం బాబు, ఉపాధ్యక్షుడు జి.ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోర్ల శైలన్ కుమార్, ప్రెస్ సెక్రటరీ జి.శివకుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొత్రా బాలు, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు, ఆర్డీఎస్ ఎన్జీవో నిర్వాహకులు చిన్నమ్మ తామస్, సఖి కేంద్ర నిర్వాహకులు కవిత, జిల్లా జెండర్ స్పెషలిస్టులు శ్రీ వాణి, సలోమి , చిత్రకారుడు జి.టి.కృష్ణ మరియు విద్యార్థులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట లో నూతనంగా నిర్మించిన

### ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును లాంచనంగా

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి..పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్





క్వాలిటీ క్వాంటిటీకి పెద్దపీట వేయడం జరుగుతుంది ఎలాంటి కల్తీ లేకుండా పోలీస్ పెట్రోల్ పంపు లో స్వచ్ఛమైన పెట్రోల్, డీజిల్ లభిస్తుంది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ ఇరువులు సంయుక్తంగా మాట్లాడుతూ. తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా హనుమాన్ టెంపుల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోలీస్ పెట్రోల్ పంపులో డీజిల్, పెట్రోల్ ఎలాంటి కల్తీ లేకుండా క్వాలిటీ క్వాంటిటీగా ఉంటుందని తెలిపారు. సిద్దిపేట పట్టణ ప్రజలు ప్రముఖులు వ్యాపారస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు ప్రజలు పెట్రోల్, డీజిల్ పోసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ పెట్రోల్ పంపు ద్వారా వచ్చే ఆదాయం పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది యొక్క వెల్ఫేర్ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ కన్వెన్షన్ ద్వారా వచ్చే ఆదాయం కూడా పోలీసు వెల్ఫేర్ సొసైటీకి వినియోగించడం జరుగుతుందని తెలిపారు.

పోలీస్ కన్వెన్షన్ సెంటర్ పోలీస్ కుటుంబ సభ్యులకు మెంటెనెన్స్ ఖర్చులతో మరియు ఇతరులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు నిర్ణయించడం జరిగిందని పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఆహ్లాదకరంగా సుశాలమైన పార్కింగ్ తో చాలా బాగుందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, రాజేష్ ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు,సిఐలు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీసీ నితిన్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కచ్చా లే అవుట్ ప్లాట్ లను ఎవరు కొనుగోలు చేయవద్దు

ఉదయం న్యూస్ వనపర్తి.

### మార్చి 31 నాటికి 25 శాతం రాయితీతో ఎల్.ఆర్.ఎస్ చేయించుకొండి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి





వనపర్తి ప్రతినిధి, మార్చి 11 కచ్చ లేఅవుట్ ప్లాట్లను ఎవరూ కొనుగోలు చేయొద్దని మార్చి 31 చివరి నాటికి 25% రాయితీతో ఎఆర్ఎస్ చేయించుకోండని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. ఎ ఆర్ ఎస్ లేఅవుట్లు ప్లాట్ల క్రమబద్ధీకరణ పై మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లు లైసెన్సుడు టౌన్ ప్లానర్లు టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లతో కలెక్టర్ ఎల్ఆర్ఎస్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఎల్. ఆర్.ఎస్ లేని వారు మార్చి 31 తర్వాత ఇల్లు కట్టుకోవాలనుకుంటే ఎలాంటి రాయితీ లేకుండా ప్రస్తుత మార్కెట్ వాల్యూ కు 14 శాతం పెనాల్టీతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కచ్చా లేఔట్లు ఎల్లారిస్ చేసుకోలేని ప్లాట్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను కలెక్టర్ ఆదేశించారు.

2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో 29 వేల మంది ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వారి నుండి డబ్బులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలోని అయిదు మున్సిపాలిటీల ద్వారా దాదాపు 25 వేల మందికి నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో క్రమబద్ధీకరణ జరగటం లేదని ప్రశ్నించారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారితో వార్డు ఆఫీసర్ల ద్వారా ఫోన్ చేయించి డబ్బులు కట్టించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ చేయించుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని అదేవిధంగా లే అవుట్లు, ప్లాట్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

మార్చి 31 నాటికి కచ్చా లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికిని చివరి నిమిషంలో సర్వర్ పనిచేయకుంటే లబ్ధిదారులు నష్టపోతారని అందువల్ల వెంటనే డబ్బులు కట్టి క్రనబద్ధికరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎట్టి పరిస్థితిలోనూ ఎల్.ఆర్.ఎస్ లేని ప్లాట్లను ప్రజలు లోగోలు చేయవద్దని జిల్లా ప్రజలను సూచించారు.

ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని, అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్మకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు.

ఎల్.ఆర్.ఎస్.కు డబ్బులు కట్టిన ప్లాటు యజమానులకు కలెక్టర్ క్రమబద్ధీకరణ ఉత్తర్వు కాపీలను అందజేశారు.

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్లు, లైసెన్స్ లేఔట్ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు

## ఇంకెన్నాళ్ళూ... కూటమి ప్రభుత్వ నాటకాలు

రాయచోటి, మార్చి 12: (ఉదయం ప్రతినిధి)




మాయ మాటలు చెబుతూ కూటమి ప్రభుత్వం ఇంకెన్నాళ్లు నాటకాలు ఆడుతూ ప్రజల్ని మోసం చేస్తుందంటూ వైసీపీ శ్రేణులు కదం తొక్కాయి .బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో వైకాపా ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం నిర్వహించారు. యువత పోరు లో ప్రభుత్వాన్ని నిగ్గదీసి వైసిపి నాయకులు పలు ప్రశ్నలను ప్రశ్నించారు.కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు , ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాధ రెడ్డి, కోడూరు మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు, పీలేరు ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి, మదనపల్లె నియోజక వర్గ వై సిపి ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ తదితర నేతలు పాల్గొన్నారు.పోలీసువారి నిబంధనల ప్రకారం, శాంతియుతంగా కొనసాగిన నిరసన అన్నమయ్య జిల్లా యువత పోరు కార్యక్రమం విజయవంతమైంది.కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడు తోంది. ఫీజు రీయింబ నిధుల చెల్లింపులపై మీనమేషాలు లెక్కిస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోంది. కొన్ని త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్మెం ట్ బకాయిలు చెల్లించక పోవడంతో యాజమాన్యాలు కళాశాలల నుంచి విద్యార్థులను వెల్లగొట్టడం. పరీక్షల సమయాల్లో హాల్టే కెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం చేస్తున్నాయి. దీంతో పేదింటి తల్లి దండ్రులు ఇళ్లు, పొలాలు, పుస్తెలు తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చి ఫీజులు చెల్లిస్తున్న పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా యువత కూడా కూటమి ప్రభుత్వం చేతిలో మరోసారి మోసపోయింది. ఏటా జాబ్ క్యాలెండర్ ఇచ్చి మొత్తం 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడంలేదు. మెగా డీఎస్సీ దగా అయిపోయింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల సహా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుబాట పట్టిస్తోంది. సచివాలయ ఉద్యో గులను అనిశ్చితి పరిస్థితుల్లోకి నెట్టేసింది. రూ.5వేలు కాదు రూ.10 వేలు ఇస్తామని వలంటీర్లలో ఆశలు కల్పించి తీరా అధికారంలోకి వచ్చాక వారిని రోడ్డున పడేసింది. ఇక నిరుద్యోగ భృతి హామీ కూడా టీడీపీ 2014-19 పాలనలో మాదిరి గానే ఎగనామం పెట్టేసింది.యువత,విద్యార్థులకు బాధితులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకొచ్చింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో బుధవారం యువత పోరుకు శ్రీకారం చుట్టింది. ఈ హామీలను అమలు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన యువత పోరులో విద్యార్థులు, యువత, ప్రజలు మూకుమ్మడిగా కలసి ప్రజల స్వరమై.. ఉద్యమ గళమై.. సమర నినాదమై కూటమి ప్రభుత్వంపై కదం తొక్కారు.ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు యువత ,వైఎస్ఆర్ సిపి శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు , ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాధ రెడ్డి, కోడూరు మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు, పీలేరు ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి, మదనపల్లె నియోజక వర్గ వై సిపి ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్ జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.దేశ ప్రగతికి అత్యంత కీలకమైన యువశక్తిని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తోందంటూ యువత నిప్పులు చెరిగారు.

యువత ఉన్నత చదువులకు ప్రోత్సాహాన్నిచ్చి, ఉజ్వల భవితకు బాటలు వేయాల్సిన సర్కారు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తోందంటూ గర్జించారు.డిగ్రీలు పూర్తి చేసిన వారికి ఉద్యోగావకాశాలు కల్పించడంలోనూ పూర్తిగా విఫలమవుతోందంటూ యువత,విద్యార్థులు దుయ్యబట్టారు.ఎన్నికలప్పుడు తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తాం.. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అంటూ ఊదరగొట్టిన 'కూటమి'.. ఇప్పుడు రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడంతో ఉద్యోగావ కాశాలు లేకుండా చేసి యువతరానికి తీరని అన్యాయం చేస్తోందని, కూటమి చేతిలో మోస

పోయామని

నిరుద్యోగ యువత ఆవేదన,ఆందోళనను వెలిబుచ్చింది.లి అంతకు మునుపు రాయచోటి లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాధ రెడ్డి, పీలేరు మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్రారెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.



## 10 వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి:కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు.

బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివేపదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బాలాజీ సేవాసమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. సమయాభావం వల్ల పదో తరగతి విద్యార్థులు ఇంటి నుండి ఏమీ తినకుండా పాఠశాలకు వస్తారని, ఈ అల్పాహారం తీసుకోవడం వల్ల వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం వల్ల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఈ సేవలు విస్తరింప చేయాలని సేవాసమితి సభ్యులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పాహారం తిన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, బాలాజీ సేవా సమితి అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఎల్ అర్ ఎస్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 25% రాయితీని సద్వినియోగం చేసుకోవాలని

### జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరీ జిల్లా ప్రజలకు తెలిపారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, తహశీల్దార్, ఎంపీఓ, ఎంపీడీఓ, మరియు ల్తే ఔట్ యజమానులతో అందరితో నిర్వహించిన ఎల్ అర్ ఎస్ -2020 పైన అవగాహన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎల్ అర్ ఎస్ రుసుముపై 25% తగ్గింపు రాయితీ ప్రకటించటం జరిగినది కావునా ఇట్టి తగ్గింపు రాయితీ 1- 3-2025 నుండి 31 మార్చి, 2025 వరకు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2020 సంవత్సరములో ఎల్ ఆర్ఎస్, కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 31-03-2025 లోగా 25% రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. సాంకేతికత సమస్యలు ఎదురైతే పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రోహిబిషన్ ల్యాండ్, గవర్నమెంట్, ఎండోమెంట్, ఇరిగేషన్ ల్యాండ్ లలో లే అవుట్ ఉన్నవి చెక్ చేసుకోవాలని అధికారుల కు తెలిపారు. ముందుగా లే అవుట్ యజమానులకు ఎల్ అర్ ఎస్ ప్రక్రియ లో మీకు ఎలాంటి డౌట్స్ ఉన్న నివృత్తిచేసుకోవాలని, మీ దగ్గర విక్రహించిన ప్లాట్ యజమానులకు ఎల్ అర్ ఎస్ తప్పనిసరి గా చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో డీపీఓ దేవకీదేవి, డిటిసిపీఓ వందనం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఆసుపత్రిని మరియు శిరివెళ్ళ : -2 సచివాలయాన్ని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి :

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



డాక్టర్ సి. సుదర్శన బాబు ఆకస్మికంగా తనిఖీ : శిరివెళ్ళ:- బుధవారం నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత భారతదేశం గా మనము ఇప్పుడు కేవలము టీకాల వల్లే సాధ్యమైందని కాబట్టి క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయంలో నిర్దేశించిన మోతాదు భారత ప్రభుత్వంచేఅందించబడుతున్న వ్యాక్సిన్సు చిన్నపిల్లలు మరియు గర్భవతులు తప్పనిసరిగాతీసుకోవాలని తెలిపారు.వ్యాక్సిన్ తయారు చేసినప్పటి నుండి పిల్లవానికి వ్యాక్సిన్ ఇచ్చేంతవరకు 2-8ళీ ఉష్ణోగ్రతతో శీతలీకరణ సిస్టం నిర్వహించ బడటము వల్ల వ్యాక్సిన్ పొటెన్షియల్ లెవెల్స్సురక్షితంగా ఉంటాయని తెలిపారు టీకాలు పిల్లల ఎదుగుదల లో కీలకమైన పాత్ర పోషిస్తాయని పిల్లలకు ఆరోగ్యం ఇవ్వాలంటే టీకాలు ఇవ్వాలని ఈ టీకాలు కొన్ని కోట్ల మంది ప్రాణాలు కాపాడతాయని తెలిపారు ప్రాణాంతకమైన జబ్బుల నుండి వాళ్ళని వాళ్ళు రక్షించుకునేట్లు రోగనిరోధక శక్తిని కలిగిస్తాయని తెలిపారు.మరియు పుట్టిన 24 గంటల లోపల బీసీజీ, పోలియో, హెపటైటిస్ బి వ్యాక్షను తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు.జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం చిన్న పిల్లలకు మరియు గర్భవతులకు ఉచితంగా 12 రకాల జబ్బుల నుండి రక్షణ కొరకు భారత ప్రభుత్వం అందిస్తున్నదని 2014 సంవత్సరంలో భారతదేశం ఫ్రీ పోలియో కంట్రీగా సర్టిపై చేయబడిందని ప్రాణాంతకమైన వ్యాధుల నుండి రక్షణ కల్పించడమే ఈ కార్యక్రమము ఉద్దేశమని తెలిపారు.కాబట్టి యూనిసెఫ్ మరియు భారత ప్రభుత్వం చే నిర్వహించబడే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రజలందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారుఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయంలో బుధవారము శనివారం,సెషన్స్ ఖచ్చితంగా నిర్వహించాలని మిస్సింగ్ పిల్లలకు శనివారం నాడు వ్యాక్సిన్ అందేటట్లు చూడాలని తెలిపారు. డ్యూ లిస్టు కచ్చితంగా నిర్వహించి ప్రణాళిక ప్రకారము పిల్లలకు వ్యాక్సిన్ అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ముఖేష్, కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి పీహెచ్ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14 న పిఠాపురం లో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

### దేవనకొండ మండలం కో కన్వీనర్ యం మహానంది (నందు)

**ఉదయం న్యూస్: దేవనకొండ మార్చి 12**



ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభలో ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మహానంది (నందు) గారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావడంతో 6 మండలాల నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు రెట్టింపు ఉత్సాహంతో సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు పిఠాపురం ఆవిర్భావ సభను జయప్రదం చేయవలసిందిగా పార్టీ నాయకులు కార్యకర్తలను పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## సెక్షన్ 22 ఏ1 భూముల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల మార్చి 12:-**



సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూముల పరిష్కారం పై స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూములు నిషేధిత జాబితాలో నుండి తొలగింపుపై జిల్లాస్థాయి స్క్రూటినీ కమిటీ సమావేశం జరిగింది. నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డోన్ ఆర్డిఓ నరసింహులు సంబంధిత మండల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూముల పరిష్కారం పై వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూములను నిషేధిత జాబితాలో తొలగించేందుకు 24 దరఖాస్తులను స్వీకరించారని ఇందుకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వాళ్లందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న చుక్కల భూములు, సెక్షన్ 22 ఏ1 భూములను పరిశీలించి అర్హతను బట్టి నిషేధిత జాబితాలో నుండి డీనోటిఫై చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలు మండల తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రకృతి వ్యవసాయం చేద్దాం - భూమిని ఆరోగ్యంగా ఉంచుదాం!

### పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమల కుమారి వెల్లడి

**రాజుపాలెం, ఉదయం న్యూస్, మార్చి 12**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పెట్టుబడులేని ప్రకృతి వ్యవసాయం సాగు చేయటం వలన భూమి సారవంతంగా ఉండి ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెంది పంట ఆరోగ్యంగా ఉండి, ఖర్చులు తగ్గి రైతులు అధిక దిగుబడులు, ఆదాయం పొందవచ్చని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమలుకుమారి అన్నారు. బుధవారం మండలంలోని గణపవరం రైతు సేవా కేంద్రం నందు మండల స్థాయి వ్యవసాయ శాఖ, మరియు అనుబంధ శాఖలు సర్ఫ్ సిబ్బంది , ప్రకృతి వ్యవసాయ శాఖలతో మండల స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమల కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం కాల పరిస్థితులు ప్రకారం క్రిమిసంహారాలు వాడటం వల్ల భూమి క్షీణించిపోయి, రసాయన పంట ఉత్పత్తులు తినడం వలన మానవజీవకోటికి ప్రమాదంగా మారిందని ఈ తరుణంలో మనం భూమిని కాపాడుకునేందుకు రైతులందరూ ప్రకృతి వ్యవసాయ సాగు విధానమే శరణ్యంగా మారిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాబోయే ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో అన్ని డిపార్ట్మెంట్ వారు కలిసి రైతులకు ఏ విధంగా



ప్రకృతి వ్యవసాయాన్ని మరింత అందుబాటులోకి తీసుకొని రావాలని చర్చించడం జరిగినది. అలాగే ముఖ్యంగా నవధాన్యాలు సాగు భూమికి ఎంతో బాగు అంటూ మార్చి,ఏప్రిల్,మే మాసాలలో, రైతులందరూ పీఎండిఎస్ పద్ధతిని అవలంబించి వారి పొలాల సాగు చేయాలని పిలుపు నిచ్చారు. రైతులు 30 రకాల విత్తనాలతో పీఎండీఎస్ (ప్రీ మాన్ డ్రైసోయింగ్) పద్ధతిని పాటిస్తే భూములు సారవంతం అవుతాయని, కలుపు నివారణ జరుగుతుంది, భూమిలో కర్బన శాతం పెరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్క రైతు ఈ పద్ధతిని కచ్చితంగా అవలంబించాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వెంకట నరసయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం రాజుపాలెం మండల పరిధిలో ఆయా గ్రామాల్లో ఎక్కువగా రైతులు మిరప పంటను సాగు చేస్తున్నారని, ప్రకృతి వ్యవసాయ విధానములో మిరప పంటలో రక్షణగా జొన్న సజ్జ, అదేవిధంగా అంతర్ పంటలు ఉల్లి ,బంతి, ముల్లంగి ,క్యారెట్, ఆముదం, పంటలు వేయడం వలన చీడపీడల ఉధృత తగ్గి భూమి సారవంతంగా మారుతుందన్నారు. ఏపిఎం శివకుమార్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ప్రతి రైతు వారికున్న మొత్తం భూమిలో (పి ఎం డి ఎస్) విధానం ఆచరించాలని, ప్రతి గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల్లో ఉన్న రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకువెళ్లాలని, మహిళా సంఘాల్లోని సభ్యురాలు ఇంటి పరిసర ప్రాంతాల్లో కిచెన్ గార్డెన్ ఉండేవిధంగా చూడాలని, తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల వారు కూడా ముందడుగు వేస్తూ రైతులకు మరింత అవగాహన కల్పిస్తూ, యుద్ధ ప్రాతిపదికన ఈ పీఎండీఎస్ పద్ధతిని ముందుకు తీసుకుని వెళ్లాలని తెలియజేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు, మోడల్స్, సాగు చేస్తున్నటువంటి, ప్రణతి, నర్రా మల్లికార్జునరావు, ఉత్తమ రైతుల కి సన్మానించారు. అదేవిధంగా పల్నాడు జిల్లా లోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల విజయ గాధ పుస్తకములను తెదేపా మండల కన్వీనర్ పెద్దిరాజు, మాజీ ఎంపీపీ నారా బాబురావు, చేతుల మీదగా ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రోసూరు డివిజన్ ఎంప్టీ జయలక్ష్మి, యూనిట్ ఇన్చార్జులు కే. జ్యోతి, టి .శ్రీనివాసరెడ్డి, ఎస్. రమణయ్య, ఆయా గ్రామాల వి ఏ ఏ లు, సీసీలు, వివో ఏలు,ఐ సి ఆర్ పి , రైతులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో తిరుపతి సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు..



**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**

తిరుపతి: పెరుగుతున్న జనాభా దృష్ట్యా తిరుపతిలో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని బుధవారం అసెంబ్లీ లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. టిటిడి ఆధ్వర్యంలో ఉన్న కాలేజీలు మినహా ప్రభుత్వానికి సంబంధించి కాలేజీలు లేవని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. శెట్టిపల్లి భూమలకు సంబంధించి ముప్పయ్ ఏళ్ళుగా సమస్య పరిష్కారం కాలేదని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు ఆ గ్రామాన్ని సందర్శించి పరిష్కరిస్తామని గతంలో వారు హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు గుర్తు చేశారు. గత ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో శెట్టిపల్లి వాసుల సమస్యను పరిష్కరించకపోగా మున్సిపాలిటీలో కలిపేశారన్నారు. మున్సిపాలిటీ ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్ట లేదన్నారు. 2019లో శెట్టిపిల్లిని తుడా పరిధిలో కలిపారని తిరిగి మున్సిపాలిటీ నుంచి తప్పించి తుడా పరిధిలో వెంటనే చేర్చేలా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చొరవ తీసుకోవాలని తిరుపతి ఎమ్మెల్యే కోరారు. తిరుపతి నగరంలో 30ఏళ్ళ కిందట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం వేశారని, పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ సిస్టం ను కూడా మెరుగుపరచాలని కోరారు. డ్రెయినేజీ వ్యవస్థ పాతది కావడంతో నిత్యం డ్రైనేజీ ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నారని, కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు.

## AITUC ఆధ్వర్యంలో ఆదోని రైల్వే స్టేషన్ ముందు నినాదాలు చేస్తూ అనంతరం స్టేషన్ మాస్టర్ గారికి వినతి పత్రం



**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**

గత కరోనా సమయంలో రాయచూరు నుండి కాకినాడ వరకు నడుస్తున్న రైలు ను అర్ధ%శీ%తరంగా ఆపివేశారని అప్పటినుండి విజయవాడ అటువైపు వెళ్లే ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పైగా ఇప్పుడు అమరావతి రాజధానిఅని అభివృద్ధి చేస్తూ ఉన్నది ఇప్పటికైనా ఆ రైలులో తిరిగి ప్రారంభించాలని అలాగే బెలగావి నుండి మణుగూరుకు వెళ్లడానికి నడుస్తున్న డైలీ ట్రైను రద్దు చేయడం వల్ల ఈ ప్రాంతం నుండి హైదరాబాద్ వెళ్ళవలసిన విద్యార్థులు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేషెంట్స్ వ్యాపార నిమిత్తం వెళ్లేవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. విచ్చలవిడిగా ప్రైవేట్ ట్రావెల్స్ వారు ప్రయాణికులను దోచుకుంటున్నారని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాయచూరు నుండి సికింద్రాబాద్, కాచిగూడ కు నడుస్తున్న ప్యాసింజర్ రైలు గుంతకల్లు వయా ఆదోని మీదుగా నడిపించాలని. అలాగే రాయచూరు నుండి గుంతకల్లు డోన్ వరకు నడుస్తున్న ప్యాసింజర్ రైలు నంద్యాల వరకు కొనసాగించాలని రైల్వే స్టేషన్ మాస్టర్ వెంకటేశ్వర్లు గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో %AITUC% జిల్లా అధ్యక్షుడు కే. అజయ్ బాబు, %AITUC% పట్టణ ప్రధాన కార్యదర్శి బి వెంకన్న అధ్యక్షులు వైటి భీమేష్ జిల్లా సమితి సభ్యులు ఉసేని. షేక్షావలి కొత్తూరు గంగన్న చిట్టిబాబు గిరిమల్లప్ప అంజి. రాము తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్య పట్ల అధికారులు నిర్లక్ష్యం వీడాలి. సిపిఎం

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



ఆదోని పట్టణం పరిధిలో అమరావతి నగర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి ఎస్ గోపాల్, సిపిఎం పార్టీ నాయకులు తిక్కప్ప, కృష్ణమూర్తి, వెంకటేష్ వీధిలో తిరిగి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ముఖ్యంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ మా కాలనిలో ఏ వీధికి వెళ్ళినా సమస్యలు విలయతాండంగా ఉన్నాయని, డ్రైనేజీలు, సిసి రోడ్లు లేక ఇబ్బందులు గురవుతున్నామని వీధుల్లో దుర్వాసన వెదజల్లుతుందని, చిన్నపాటి వర్షాలు వచ్చిన బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నామని, ముళ్ళ కంపాల చెట్టులు రోడ్డుపై పెరిగాయని తొలగించే నాధుడు లేరని, రేషన్ బియ్యం సరిగా అందడం లేదని, వీధుల్లో లైట్లు సక్రమంగా వెలగడం లేదని, వాటర్ ట్యాంకు చెడిపోయిందని మరమ్మతు చేసే వారు కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు అధికారులకు విన్నవిచ్చిన చెవుటోడు ముందు శంఖం ఊదినట్లు ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి అమరావతి నగర్ లో స్థానిక సమస్యలపై వెంటనే అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో ప్రజలను సమీకరించే మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు.

## పూలమాల నివాళులర్పించిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ..**



దివంగత నేత ఆళ్లగడ్డ ముద్దుబిడ్డ భూమా నాగిరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా భూమా శోభనారెడ్డి ఘాట్లో తండ్రి భూమా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాల నివాళు లర్పించిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారుతండ్రి భూమా నాగిరెడ్డి ఆశయాలను కార్యకర్తలకు ఇచ్చిన మాటలను నేను దగ్గర ఉండి నెరవేరుస్తానని భూమా కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన మేము అండగా ఉంటామని తెలిపిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు

## అరకులో ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు.

**(అరకులోయ ఉదయం న్యూస్)**



వైయస్సార్సీపి జెండా ఆవిష్కరించి,కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపినబి అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం అరకు నియోజకవర్గం,అరకులోయ మండల కేంద్రం పరిధిలో నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద దివంగత నేత,వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి,నివాళు లు అర్పించి,పార్టీ జెండా ఆవిష్కరించి,పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి,శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగాబి అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం ఆధ్వర్యంలో వైసీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ14 వసంతాలు పూర్తిచేసుకుని,నేడు 15వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వైయస్సార్సీపి అభిమానులకు,కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలు,కులాలు,మతాల సమ్మేళనంతో పార్టీ జెండా రూపకల్పన చేసి ప్రణాళిక బద్ధంగా పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.రాబోయే ఎన్నికలలో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తూ,సైనికులుగా పనిచేసి,మరల పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని పిలుపునిచ్చారు.ప్రభుత్వం నుంచి ఫీజురీయింబర్స్మెంట్ సకాలంలో రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఫీజు బకాయిలు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇచ్చేదని లేదంటే హాల్ టికెట్ ఇచ్చేది లేదని యాజమాన్యాలు విద్యార్థులు ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు.ఫీజు రియంబర్స్మెంట్,నిరుద్యోగ భృతి,మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ పై కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు,వైయస్సార్సిపీ నాయకులు తరలి వెళ్లి ఏ.ఎస్.ఆర్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంస్టేట్ కార్యదర్శి పాంగి చిన్నారావు యువనేత రేగం చాణక్యమాజీ ఉమ్మడి విశాఖ పట్నం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కమ్మిడి అశోక్ జిల్లా వైసీపీ మేధావి వర్గ అధ్యక్షుడు కిల్లో రాజా రమేష్ బోస్ అరకు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు గడ్డం నరసింగరావు అరకు నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు పెట్టెలి శుక్ర అరకు జెడ్పిటిసి శెట్టి రోషిని అరకు లోయ మండల అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి డుంబ్రిగూడ వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు పాంగి పరశురాంఅరకులోయ మండలం ఎంపీపీ రంజపల్లి ఉషారాణి నరసింగరావు పద్మపురం సర్పంచ్ పెట్టెలి సుస్మిత ఇరగాయి సర్పంచ్ జన్ని బుటికిఅరకులోయ ఎంపీటీసీ దూరియా ఆనంద్ కుమార్ గన్నెల ఎంపీటీసీ శ్రీమతి మోర్దోని లలిత కుమారి పెదలబుడు సిగ్మెంట్ టు ఎంపీటీసీ సమర్ధి శత్రుగును సెగ్మెంట్ సూపర్ ఎంపీటీసీ రాజ్ కుమార్సూపర్ ఎంపీపీ బాకా సింహాచలం డుంబ్రిగూడ మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కిముడు హరి మండలం వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్ సూపర్ సర్పంచ్ బాలరాజు సీనియర్ నాయకులు శెట్టి అప్పాలు ,శెట్టి వెంకట్రావు పల్టాసింగి విజయ్ కుమార్ గుజ్జెలి ప్రసాద్ గురుమూర్తి,రామారావు సంపత్ కుమార్తదితరులు పాల్గొన్నారు.

ఉదయం



# బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు మరియు పివిటీజీలకు రూ.1.00 లక్ష అదనపు ఆర్థిక సహాయం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, మార్చి 12:-**

బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు .బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ లబ్దిదారులకు అందచేయనున్న అదనపు ఆర్థిక సహాయం అంశంపై కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి డిసెంబర్ 10, 2024 తర్వాత నిర్మాణంలో పురోగతి లో ఉన్న ఇళ్లకు సంబంధించిన లబ్దిదారులకు అదనపు ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ . ఆర్టీ నెం .09 తేదీ 10-03-2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు...ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు, పివిటీజీలకు రూ.1.00 లక్ష అదనపు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు .జిల్లాలో హౌసింగ్ కింద



39 వేల వరకు ఇళ్లను మంజూరు కాగా, ఇందులో 22 వేల 590 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు...ఇంకా 16 వేల 91 ఇళ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.. హౌసింగ్ పథకం కింద 9 వేల 446 మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ లబ్దిదారులు ఉన్నారని, ఇందులో 4 వేల 28 మంది ఎస్సీ లు, 5 వేల 170 మంది బీసీ లు, 248 మంది ఎస్టీ లు ఉన్నారన్నారు.. జిల్లాలో ఎస్సీ, బిసి లకు అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ లకు అదనంగా 75 వేల రూపాయలు, పివిటిజి లకు అదనంగా లక్ష రూపాయలు ఇవ్వడం ద్వారా జిల్లాలో అదనంగా 47.85 కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు... మరో 2 రోజుల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు, హౌసింగ్ ఇన్చార్జి లు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న అదనపు ఆర్థిక సాయం గురించి వివరిస్తారన్నారు.. వారందరికీ కూడా మరల ఎఫ్ టీ ఓ జెనరేట్ చేసి హౌసింగ్ పథకం కింద అదనపు ఆర్థిక సహాయం అందచేస్తారన్నారు.. డిసెంబర్ 10, 2024 నాటికి

ప్రోగ్రెస్ లో ఉన్న ఇళ్ళ నిర్మాణ లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సాయం వర్తిస్తుందన్నారు.. జిల్లాలో బేస్మెంట్ లెవెల్ లో 7 వేల 900 మంది ఇళ్ళు ఉన్నాయని, ఎల్ ఎల్ లో 1000 ఇళ్ళు, రూఫ్ లెవెల్ లో 1500 ఇళ్ళు, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని, వివిధ కారణాల వల్ల ఇళ్ళ నిర్మాణాలు ఆగి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అందించే అదనపు ఆర్థిక సాయాన్ని వినియోగించుకుని ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ గృహ లబ్దిదారులకు విజ్ఞప్తి చేశారు.. ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇప్పటివరకు 39 వేల వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు..ఇళ్ళ స్థలం, ఇల్లు మంజూరు కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.. ప్రెస్ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి అజయ్ కుమార్ పాల్గొన్నారు..

## సింహ వాహనంపై శ్రీవారు



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన ఈ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారము శ్రీవారిని సింహ వాహనంపై అలంకరించి ఉత్సవం నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారిని దర్శించుకుని తన్మయం పొందారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సత్య సంజీవ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## రాబోయే కలెక్టర్ల కాన్ఫరెన్స్ కోసం సూచనలు,

**కర్నూలు,ఉదయం ప్రతినిధి**




రాష్ట్ర సచివాలయం నుండి ఎస్.ఎస్.సి పరీక్షలకు సంసిద్ధత, రాబోయే కలెక్టర్ల కాన్ఫరెన్స్ కోసం సూచనలు, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, పి4 సర్వే, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గారు..కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య గారు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి గారు, తదితరులు.

# ఒక్కరోజే 20 శాతం పెరిగిన స్టాక్..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సెషన్లో తీవ్ర ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్నాయి. లాభాల్లోనే ఉన్నప్పటికీ.. ఒక్కసారిగా పెరిగి మళ్లీ వెంటనే పడిపోతున్నాయి. సెన్సెక్స్ ప్రస్తుతం ఉదయం 11.30 గంటల సమయంలో. 250 పాయింట్లు, నిఫ్టీ 100 పాయింట్ల లాభంలో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో కొన్ని స్టాక్స్ భారీగా దూసుకెళ్తున్నాయి. ఒక స్టాక్ %ు%3 ఫలితాల నేపథ్యంలో 20 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది.

హిటాచి ఎనర్జీ ఇండియా లిమిటెడ్ స్టాక్ అదరగొడుతోంది. ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తోంది. 5 శాతం, 10 శాతం కాదు.. ఒక్కరోజే ఏకంగా 20 శాతం దూసుకెళ్లింది. అప్పర్ సర్క్యూట్లో లాకైంది. మళ్లీ మామూలుగా పెరగలేదు. 20 శాతం అంటే ఒక్కో షేరుపై %చీజు% లో ఏకంగా రూ. 2046.25 పెరగడం విశేషం. కిందటి సెషన్లో రూ. 10,231.25 వద్ద ముగిసిన స్టాక్.. ఇవాళ ఆరంభంలోనే 10 శాతానికిపైగా లాభంతో రూ. 11,444 వద్ద ఓపెన్ అయింది. అక్కడితో ఆగకుండా మళ్లీ దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే కిందటి సెషన్ క్లోజింగ్ నుంచి 20 శాతం పెరిగి చివరకు రూ. 12,277.50 వద్ద అప్పర్ సర్క్యూట్లో లాకైంది. కిందటి రోజు కూడా ఈ స్టాక్ పెరిగింది.



2 రోజుల వ్యవధిలోనే స్టాక్ ధర ఏకంగా 27 శాతానికిపైగా ఎగబాకింది. దీంతో ఇందులో పెట్టుబడులు పెట్టిన వారికి కాసుల వర్షం కురిసింది. భారీగా లాభాలు ఆర్జించారు.

2024-25 ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి ఈ కంపెనీ ఫలితాల్ని బుధవారం రోజు ప్రకటించింది. ఇక్కడ ఇది దలాల్ స్ట్రీట్ అంచనాల్ని అధిగమించి పెర్ఫామెన్స్ చేయడం విశేషం. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే కంపెనీ నికర లాభం క్యూ3లో 498 శాతం మేర పెరిగి రూ. 137.4 కోట్లుగా నమోదైంది. ఇదే సమయంలో కిందటి త్రైమాసికంతో (జులై- సెప్టెంబర్) పోలిస్తే 162.7 శాతం పెరిగింది. క్యూ2లో కంపెనీ లాభం రూ. 52.3 కోట్లుగా ఉంది. ఇక ఇదే సమయంలో కంపెనీ ఆదాయం 31 శాతం మేర పెరిగి రూ. 1672.4 కోట్లకు చేరుకుంది. మూడో త్రైమాసికంలో ఎబిటా రూ. 168.9 కోట్లుగా ఉంది. రికార్డు స్థాయిలో తొలిసారి ఒక త్రైమాసికంలో అత్యధిక విలువతో ఆర్డర్లను అందుకుంది. క్యూ3లో ఈ కంపెనీ ఆర్డర్స్ వాల్యూ రూ. 11,594.3 కోట్లుగా ఉంది. ఖవ్డా (గుజరాత్) నుంచి నాగ్‌పుర్ (మహారాష్ట్ర) వరకు ట్రాన్స్‌మిట్టింగ్ రెనివబుల్ ఎనర్జీ కోసం లార్జ్ హై వోల్టేజ్ డైరెక్ట్ కరెంట్ ఆర్డర్ విలువ పరంగా అతిపెద్దది కావడం ప్రధాన కారణంఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 16,549.95 గా ఉండగా.. కనిష్ట ధర రూ. 5590 గా ఉంది. ఇక కంపెనీ మార్కెట్ విలువ రూ. 52.03 వేల కోట్లు. గత 5 రోజుల్లో చూస్తే ఈ స్టాక్ 4 శాతానికిపైగా పెరగ్గా.. నెల రోజుల్లో 14 శాతం పతనమైంది. 6 నెలల్లో 3 శాతం పుంజుకోగా.. ఇదే సమయంలో ఏడాది వ్యవధిలో 118 శాతం పుంజుకుంది.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాండ్ర, ఎమ్మెల్యే..

నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి తిరునాళ్ళ సందర్భంగా ఏర్పాటు చేసిన రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డిగారు, నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య గారు, గ్రామ, మండల నాయకులు మరియు గ్రామ ప్రజలు.





# భర్త కిడ్నీని రూ.10 లక్షలకు అమ్మేసి.. డబ్బు తీసుకుని ప్రియుడితో పారిపోయిన భార్య

భార్యాభర్తలు అంటే పెళ్లి అయిన క్షణం నుంచి ప్రాణం పోయే వరకు కలిసి ఉండే బంధం. కానీ కొందరు చేస్తున్న పనులు.. ఆ బంధానికే కళంకం తెచ్చేలా ఉంటున్నాయి. భర్త కిడ్నీని అమ్మేసిన ఓ భార్య.. వచ్చిన డబ్బుతో తన ప్రియుడితో కలిసి పారిపోయిన సంఘటన ఇప్పుడు తీవ్ర విమర్శలకు కారణం అవుతోంది. కుమార్తె పై చదువుల కోసం కిడ్నీ అమ్మేద్దామని భర్తను నమ్మించిన భార్య.. రూ.10 లక్షలకు విక్రయించింది. వచ్చిన డబ్బును తీసుకుని.. తన లవర్‌తో వెళ్లిపోయింది. వారిద్దరినీ దొరకబట్టినా.. ఆమె మనసు కరగలేదు.

భర్త కిడ్నీని రూ.10 లక్షలకు అమ్మేసి.. డబ్బు తీసుకుని ప్రియుడితో పారిపోయిన భార్య

పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో సమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన ఒకటి చోటు చేసుకుంది. తాళి కట్టిన భర్త ప్రాణాలనే ఫణంగా పెట్టిన ఓ భార్య.. అతడి కిడ్నీని విక్రయించి.. వచ్చిన డబ్బుతో లవర్‌తో వెళ్లిపోయింది.

భర్తను బలవంతపెట్టి కిడ్నీని అమ్మేలా ఒత్తిడి తీసుకువచ్చిన ఆ భార్య.. వచ్చిన డబ్బుతో తన కుమార్తెను మంచి చదువులు చదివించుకుందామని చెప్పింది. అయితే తన భార్య చెప్పిన విషయాలన్నీ గుడ్డిగా నమ్మిన ఆ అమాయక భర్త.. కిడ్నీని ఇచ్చేశాడు. ఆ కిడ్నీ అమ్మగా.. రూ.10 లక్షలు వచ్చాయి. ఆ డబ్బు తీసుకువచ్చిన తర్వాత రాత్రి ఎవరికీ తెలియకుండా ఆ రూ.10 లక్షలు తీసుకుని.. ప్రియుడితో కలిసి పారిపోయింది. అయితే అసలు విషయం బయటపడిన తర్వాత ఆ భర్త.. వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారికి 10 ఏళ్ల కుమార్తె ఉంది. ఇక భార్య, ఆమె లవర్ ఆచూకీ తెలిసి అక్కడికి వెళ్లగా.. వారి ముందే గడియపెట్టేసుకుని వెళ్లగొట్టింది.

హౌరా జిల్లాలోని సంక్రైల్‌లో జరిగిన ఈ ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. బాధితుడికి 10 ఏళ్ల కుమార్తె ఉండగా.. అతడు సంపాదించే ఆదాయం ఆమె చదువుకు అయ్యే ఖర్చులకు సరిపోలేదు. దీంతో అతడి కిడ్నీ అమ్మేస్తే.. కుమార్తె చదువుతోపాటు కుటుంబ ఆర్థిక సమస్యలు కూడా తీరుతాయని భార్య నమ్మించింది. కుమార్తె భవిష్యత్ నాశనం అయితే అందుకు బాధ్యత అతడిదే అని ఆ భార్య నిత్యం ఘర్షణ పడుతూనే ఉండేది.

అయితే ఆమె అంత ఒత్తిడి ఎందుకు చేస్తుందో ఆ భర్త కనిపెట్టలేకపోయాడు. చివరికి తన కూతురి భవిష్యత్తును ఆలోచించి కిడ్నీ అమ్మేసేందుకు అంగీకరించాడు. దీంతో నెలరోజుల పాటు కిడ్నీని అమ్మేందుకు భార్యాభర్తలు వెతికారు.

చివరికి ఆ భర్త కిడ్నీ.. రూ. 10 లక్షలకు అమ్ముడుపోయింది. ఇద్దరూ కలిసి కిడ్నీ కొనే వ్యక్తి వద్దకు వెళ్లి డబ్బు తీసుకుని వచ్చారు. ఆ డబ్బును తన వద్దే పెట్టుకున్న భార్య.. ఉదయాన్నే బ్యాంకులో డిపాజిట్ చేద్దామని నమ్మించింది. కానీ అదేరోజు రాత్రి.. ఇంటి నుంచి ఆమె పారిపోయింది. కొన్ని రోజుల తర్వాత శుక్రవారం తన భార్య బరాక్‌పూర్‌లోని సుభాష్ కాలనీలో రవిదాస్ అనే వ్యక్తితో నివసిస్తున్నట్లు భర్తకు తెలిసింది. ఈ క్రమంలోనే తన కుమార్తెతో కలిసి అక్కడికి చేరుకున్న భర్తను చూసిన ఆ భార్య షాక్ అయింది.

వారిని చూసి ఇంట్లోకి వెళ్లి తలుపు గడియపెట్టుకుంది. డబ్బులు ఇవ్వను.. ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరించింది. అంతేకాకుండా విడాకులు పంపిస్తానని బ్లాక్ మెయిల్ చేసింది. కనీసం తన 10 ఏళ్ల కుమార్తెను చూసి కూడా ఆమెపై జాలి చూపించలేకపోయింది. దీంతో తన భార్య, ఆమెతో కలిసి ఉంటున్న పెయింటర్ రవిదాస్‌పై పోలీసులు కేసు నమోదు చేశాడు.



# అయోధ్య సమీపంలో దళిత యువతి హత్యాచారంపై ఎంపీ కన్నీరు

దళిత యువతిని దారుణంగా అత్యాచారం చేసి.. హత్య చేసిన ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ఎంపీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దళిత యువతిపై హత్యాచారం ఘటన నేపథ్యంలో సీతారాములు ఎక్కడ ఉన్నారని.. మీరు ఎక్కడ ఉన్నారంటూ మీడియా సమావేశంలోనే కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక ఈ ఘటనలో దళిత యువతి కుటుంబానికి న్యాయం జరగకపోతే.. తాను ఎంపీ పదవికి రాజీనామా చేస్తారని తెలిపారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఫైజాబాద్ నుంచి సమాజ్‌వాదీ పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికైన అవధేష్ ప్రసాద్ మీడియా సమావేశంలోనే కన్నీరు పెట్టుకున్నారు. 22 ఏళ్ల దళిత యువతిపై గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి.. దారుణంగా చంపిన ఘటనపై ఆయన తీవ్ర భావోద్వేగం అయ్యారు. ఆ యువతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆమెకు న్యాయం జరగకపోతే ఎంపీ పదవీకి రాజీనామా చేస్తానని మీడియా సమావేశంలోనే పేర్కొన్నారు. ఇక అవధేష్ ప్రసాద్ మీడియా సమావేశంలోనే ఏడ్చిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.

అయోధ్య జిల్లాలో జరిగిన ఈ ఘటన నేపథ్యంలో ఆడ పిల్లలను కాపాడుకోవడంలో మనం విఫలం అవుతున్నామని ఈ సందర్భంగా అవధేష్ ప్రసాద్ వెల్లడించారు. ఈ క్రమంలోనే "మర్యాద పురుషోత్తమ రామ, సీతా మాత మీరు ఎక్కడ ఉన్నారు..?" అంటూ మీడియా ముందే రోదించారు. అయోధ్యలోని మిల్కిపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరగడానికి కొన్ని రోజుల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడం తీవ్ర దుమారం రేపుతోంది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందు ఈ అంశాన్ని లేవనెత్తుతానని అవధేష్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ ఘటనలో న్యాయం జరగకపోతే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. ఇటీవల అయోధ్య జిల్లాలోని ఒక కాలువలో 22 ఏళ్ల యువతి మృతదేహం కనిపించింది. గురువారం రాత్రి ఒక మతపరమైన కార్యక్రమానికి వెళ్లిన ఆ యువతి ఇంటికి తిరిగి రాలేదని బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ తమ ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఆ తర్వాత కాలువలో దొరికిన మృతదేహం దుస్తులు లేకుండా, శరీరంపై గాయాలు కనిపించాయని గుర్తించారు. ఆమెను తాళ్లతో కట్టేశారని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆ యువతిపై అత్యాచారం, హత్య జరిగిందని నిర్ధారించారు. మిల్కిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గతంలో గెలిచిన అవధేష్ ప్రసాద్.. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఫైజాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. అనంతరం మిల్కిపూర్ ఎమ్మెల్యే పదవికి అవధేష్ ప్రసాద్ రాజీనామా చేశారు. ఈనెల 5వ తేదీన మిల్కీపూర్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరగనున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రసిద్ధ అయోధ్య రామమందిరం నిర్మించిన తర్వాత కూడా ఫైజాబాద్ నియోజకవర్గంలో బీజేపీ ఓటమిపాలైంది.

> అయోధ్య జిల్లాలోని కాలువలో 22 ఏళ్ల యువతి మృతదేహం కనిపించింది. గురువారం రాత్రి ఒక మతపరమైన కార్యక్రమానికి వెళ్లిన ఆ యువతి ఇంటికి తిరిగి రాలేదని బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఆ తర్వాత కాలువలో దొరికిన మృతదేహం దుస్తులు లేకుండా, శరీరంపై గాయాలు కనిపించాయని గుర్తించారు.

# మరోసారి అంబానీ కుటుంబం గొప్పమనసు..



దేశంలో అనేక సేవా కార్యక్రమాలు, దాతృత్వ సేవలు అందిస్తున్న రిలయన్స్ ఫౌండేషన్.. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలోనూ సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు వచ్చే లక్షల మంది భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తోంది. ఇందుకోసం రిలయన్స్ సంస్థకు చెందిన వాలంటీర్లు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "వి కేర్" ఫిలాసఫీ కింద రిలయన్స్ సంస్థ ఈ కార్యక్రమాలు మొదలుపెట్టింది. ఇలాంటి ఆధ్యాత్మిక సమ్మేళనానికి వచ్చే భక్తులకు సేవ చేస్తే దేవుడి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు.

మహా కుంభమేళాకు వచ్చే లక్షలాది భక్తుల కోసం రిలయన్స్ సంస్థ సేవా కార్యక్రమాలు చేపట్టింది. భక్తుల కోసం ఆహారం, వాహనాలు, విశ్రాంతి ప్రాంతాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. అంతేకాకుండా కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం ఆహారం అందిస్తోంది. కుంభమేళాలో భక్తులు తప్పిపోకుండా ఏర్పాట్లు చేసింది. ఇక వైద్య సేవలను కూడా నిర్వహిస్తోంది. సెల్ సిగ్నల్స్‌లో అంతరాయం లేకుండా రిలయన్స్ సంస్థ అన్ని చర్యలు చేపట్టింది.

మహా కుంభమేళాకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం భోజనం, వాహనాలు, రెస్ట్ తీసుకోవడానికి గుడారాలను రిలయన్స్ సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. మహా కుంభమేళాకు వచ్చే యాత్రికులకు తమ సేవలు ఉంటాయని.. రిలయన్స్ సంస్థ డైరెక్టర్ అనంత్ అంబానీ పేర్కొన్నారు. మహా కుంభమేళా అనేది జీవిత కాల అవకాశం అని.. ఇక్కడికి వచ్చే లక్షలాది మంది భక్తుల ఆరోగ్యం, సంక్షేమం, రక్షణకు సహాయపడే అవకాశం తమకు లభించిందని అనంత్ అంబానీ వెల్లడించారు. ఇప్పటికే అన్నసేవ పేరుతో రిలయన్స్ కుంభమేళాలో భక్తులకు ఆహారం అందిస్తోంది.

ఇవే కాకుండా భక్తుల ఆరోగ్యం కోసం కూడా రిలయన్స్ సంస్థ పలు సేవలు చేస్తోంది. వైద్యసేవల కింద ఓపీడీ, డెంటల్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. మహిళలకు ప్రత్యేకంగా అవసరమైన చికిత్సలను సిద్ధంగా ఉంచింది. అంతేకాకుండా ప్రయాగ్‌రాజ్ నుంచి త్రివేణి సంగమం వద్దకు భక్తులు చేరుకునేందుకు వీలుగా వాహనాలను కూడా నడిపిస్తోంది. మరోవైపు.. ప్రయాగ్‌రాజ్ జిల్లా యంత్రాంగంతో కలిసి మరిన్ని కార్యక్రమాలు చేపడుతోంది. త్రివేణి సంగమంలో ఎమర్జెన్సీ సమయంలో ఉపయోగించేందుకు లైఫ్ జాకెట్లు, బోట్లకు అవసరమైన ఏర్పాట్లను కూడా రిలయన్స్ చేసింది. కంపా ఆశ్రమ్స్ పేరిట రిలయన్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ రెస్ట్ జోన్లను మహా కుంభమేళాలో నిర్వహిస్తోంది. మరోవైపు.. మహా కుంభమేళాకు వచ్చిన భక్తులు తప్పిపోకుండా ఉండేందుకు ఎటు వైపు వెళ్తే ఏ మార్గం వస్తుందో తెలిపేలా బోర్డులను ఏర్పాటు చేసింది.

ఇక సెల్‌ఫోన్ సిగ్నల్స్‌లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా బీటీఎస్‌లు, ట్రాన్స్‌పోర్ట్ టవర్లను కూడా రిలయన్స్ ఏర్పాటు చేసింది. కీలకమైన ప్రాంతాల్లో కొత్త ఆప్టికల్ ఫైబర్ లైన్లను కూడా వేసింది. మహా కుంభమేళాలో విధులు నిర్వహించే పోలీసులకు నీటి సౌకర్యాలు, వాచ్ టవర్లు, బారికేడ్లను సమకూర్చింది. ఈ మొత్తం సేవలను భక్తుల వరకు చేర్చేందుకు ద్వారకలోని శారదా పీఠం, శంకరాచార్య ఉత్సవ్ సేవాలయా ఫౌండేషన్, నిరంజని అఖాడా, ప్రభు ప్రేమ్ సంగ్ ఛారిటబుల్ ట్రస్ట్, పరమార్థ్ నికేతన్ ఆశ్రమంతో కలిసి రిలయన్స్ సంస్థలు పనిచేస్తోంది.

# ఆన్‌లైన్ డెలివరీ వర్కర్ల కోసం కొత్త పథకం..




గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్ల కోసం సామాజిక భద్రతా పథకాన్ని తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ ఫుడ్, గ్రాసరీ డెలివరీ చేసే సిబ్బంది ఈ కేటగిరీలోకే వస్తారు. వారందరికీ వచ్చే బడ్జెట్‌లోనే శుభవార్త అందనుందని తెలుస్తోంది. నెల నెలా పెన్షన్ ఇచ్చేందుకు కొత్త పథకాన్ని అందిస్తారని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రస్తుతం జొమాటో, స్విగ్గీ, జెప్టో, అమెజాన్, మీసో, ఫ్లిప్‌కార్ట్ అంటూ ఆన్‌లైన్ డెలివరీ సంస్థలు అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా ఆర్డర్ చేస్తే ఇంటికే డెలివరీ చేస్తారు. అయితే, ఆన్‌లైన్ ఫుడ్, గ్రాసరీ వంటివి ఆన్‌లైన్ డెలివరీ చేసే వర్కర్లకు ఇప్పటి వరకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు. ఈ క్రమంలో వారికి సైతం సామాజిక భద్రతా పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. గిగ్ వర్కర్ల కోసం సోషల్ సెక్యూరిటీ కంట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా పెన్షన్ అందించనున్నట్లు సమాచారం.

ఉద్యోగం కల్పించే ప్లాట్‌ఫామ్స్ గిగ్ వర్కర్లకు ఇచ్చే వేతనాల నుంచి కొత్త మొత్తం కట్ చేసి దానిని ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్‌కి జమ చేయాల్సి ఉంటుంది. దానికి అదనంగా కేంద్ర ప్రభుత్వం సైతం 3-4 శాతం చొప్పున జమ చేయనున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ కథనం ప్రచురించింది. ఈ కొత్త పథకం కేవలం ఫుడ్ డెలివరీ, రైడ్ హెయిలింగ్ ప్లాట్‌ఫామ్స్‌కి మాత్రమే కాకుండా సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్, ఇతర గిగ్ ఎకానమీ వర్కర్లకు సైతం వర్తింపజేయాలని కేంద్రం భావిస్తున్నట్లు పేర్కొంది. కొన్ని సంవత్సరాల క్రితం గిగ్ వర్కర్లను సైతం కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకొచ్చారు. అయితే, ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లో ఆయా కోడ్స్ అమలు చేయడం లేదు.

సామాజిక భద్రతా పథకంలో సామాజిక భద్రతా నిధిని ఏర్పాటు చేయడం, ఆరోగ్యం, ప్రమాద, ఇతర బీమా ప్రయోజనాలను కల్పించనున్నారు. కొన్ని నెలల క్రితం కార్మిక శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవియా, గిగ్ వర్కర్ల కోసం సామాజిక భద్రతను అమలు చేయడం అనేది లేబర్ కోడ్స్ పూర్తి అమలుకు ముందే ఉండొచ్చని తెలిపారు. ఈ క్రమంలోనే ఒక ఉన్నతాధికారి నేతృత్వంలో ప్రత్యేక ప్యానెల్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కొత్త పథకం ద్వారా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కేంద్రం భావిస్తోందని ఈ అంశానికి సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా కథనంలో పేర్కొంది.

గిగ్ వర్కర్ల కోసం సోషల్ సెక్యూరిటీ కల్పించడమనేది ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతగా కార్మిక శాఖ మంత్రి తెలిపారు.

ఆన్లైన్ డెలివరీ కార్మికులకు ఎలాంటి సామాజిక భద్రతా పథకం లేదని పలు సర్వేలు చెప్పిన క్రమంలో కేంద్రం ఈ విషయంపై దృష్టి సారించినట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆయుష్మాన్ భారత్, యాక్సిడెంట్, లైఫ్ ఇన్సూరెన్స్ వంటివి గిగ్ వర్కర్లకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. అలాగే ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు గిగ్ వర్కర్ల కోసం సోషల్ సెక్యూరిటీ కల్పించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## ట్రంప్ రాకతో భయం.. ఉద్యోగాలు మానేస్తున్న భారతీయ విద్యార్థులు!



అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి విదేశీ వలసదారుల్లో భయాలు పెరిగిపోయాయి. ముఖ్యంగా ట్రంప్ గెలిచినప్పటి నుంచే వారిలో ఆందోళన మొదలైనా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మరింత టెన్షన్ పడిపోతున్నారు. ముఖ్యంగా భారతీయ విద్యార్థులు.. అక్కడే చదువుకుంటూ చిన్న చిన్న ఖర్చుల కోసం చేసే పార్ట్ టైమ్ ఉద్యోగాలను సైతం వదిలేస్తున్నారు. అందుకు గల కారణాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

గతేడాది సెప్టెంబర్ నెలలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి.. అమెరికాలో ఉండే విదేశీయుల్లో ఆందోళన మొదలైంది. ఎక్కడ తాము బహిష్కరణకు గురవుతామోనంటూ తెగ టెన్షన్ పడిపోతున్నారు. ముఖ్యంగా యూఎస్ 47వ అధ్యక్షుడిగా ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టడానికి కొన్ని రోజుల ముందు నుంచే.. అమెరికాలో ఉండే భారతీయ విద్యార్థులు పార్ట్ టైమ్ ఉద్యోగాలను మానేస్తున్నారు. కళాశాలలకు వెళ్లొచ్చిన తర్వాత సమయం ఉంటున్నా ఉద్యోగాలు చేసేందుకు ఏమాత్రం ఆసక్తి చూపించడం లేదు. అందుకు గల కారణాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

నాలుగు రోజుల క్రితమే అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టారు. అయితే మొదటి రోజే వీసా నిబంధనలను కఠినతరం చేస్తున్నామంటూ అందరికీ షాక్ ఇచ్చారు. ఓవైపు జన్మతః పౌరసత్వం రద్దు చేస్తూనే.. మరోవైపు ఎఫ్-1 వీసాపై వచ్చిన విదేశీ విద్యార్థులు నిబంధనలు ఉల్లంఘించి పనులు చేసేందుకు వీల్లేదని చెప్పారు. దీంతో అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు అంతా.. చిన్న చిన్న ఖర్చుల కోసం చేసే పార్ట్ టైమ్ ఉద్యోగాలను మానేశారు.

అసలే లక్షల్లో అప్పు చేసి బాగా చదువుకుని మంచి స్థాయికి రావాలని కలలు కంటూ అమెరికాకు చేరుకున్న విద్యార్థులు.. తమ ఖర్చులు వెళ్లదీయడం కోసం అక్కడే పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తుంటారు. ముఖ్యంగా కాలేజీ అయిపోయాక.. స్థానికంగా ఉండే పెట్రోల్ బంక్‌లు, హోటళ్లు, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు వంటి వాటిల్లో పని చేస్తుంటారు. ఎంత కష్టమైనా సరే పడుతూ.. అక్కడే డబ్బులు సంపాదించుకుని చదువును కొనసాగిస్తుంటారు. అయితే ఎఫ్-1 వీసాలపై యూఎస్ వెళ్లిన అంతర్జాతీయ విద్యార్థులకు వారానికి 20 గంటల వరకు మాత్రమే పని చేసే అనుమతి ఉంది.

కానీ ఖర్చులు ఎక్కువగా ఉండడంతో విదేశీ విద్యార్థులు.. ముఖ్యంగా భారతీయ విద్యార్థులు మరిన్ని ఎక్కువ గంటలు పని చేస్తున్నారు. కానీ ట్రంప్ రాకతో.. ఈ ఉద్యోగాలు వారికి ఎంతో అవసరమే అయినప్పటికీ ప్రస్తుతం వారంతా ఉద్యోగాలు మానేయాల్సి వస్తోంది. ఒకవేళ వారు నిబంధనలు ఉల్లంఘించి పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తున్నట్లు అధికారులు గుర్తిస్తే.. ఎక్కడ తాము స్వదేశాలకు తిరిగి వెళ్లిపోవాల్సి వస్తుందోననే ఇలా చేస్తున్నారు. ఈ చిన్న ఉద్యోగాల కోసం తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేయడానికి ఏమాత్రం ధైర్యం చేయలేకపోతున్నారు.

**ఖర్చులు ఎక్కువగా ఉండడంతో విదేశీ విద్యార్థులు.. ముఖ్యంగా భారతీయ విద్యార్థులు మరిన్ని ఎక్కువ గంటలు పని చేస్తున్నారు. కానీ ట్రంప్ రాకతో.. ఈ ఉద్యోగాలు వారికి ఎంతో అవసరమే అయినప్పటికీ ప్రస్తుతం వారంతా ఉద్యోగాలు మానేయాల్సి వస్తోంది. ఒకవేళ వారు నిబంధనలు ఉల్లంఘించి పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తున్నట్లు అధికారులు గుర్తిస్తే.. ఎక్కడ తాము స్వదేశాలకు తిరిగి వెళ్లిపోవాల్సి వస్తుందోననే ఇలా చేస్తున్నారు.**

ఇల్లినాయిస్‌లోని ఒక విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేట్ చేస్తున్న భారతీయ విద్యార్థి అర్జున్ మాట్లాడుతూ.. "నేను నా నెలవారీ ఖర్చుల కోసం ఒ కేఫ్‌లో పార్ట్ టైమ్ జాబ్ చేసేవాడిని. గంటకు 7 డాలర్లు సంపాదించేవాడిని. ఇలా ప్రతిరోజూ 6 గంటలు పనిచేస్తూ.. రోజుకు 42 డాలర్లు సంపాదించుకుంటాను. ఇది నా ఖర్చులకు బాగానే సరిపోతుంది. కానీ ఇమ్మిగ్రేషన్ అధికారులు అనధికారిక పనిపై కఠినంగా వ్యవహరిస్తున్నారని తెలిసనప్పటి నుంచి పని మానేశాను. నేను అమెరికాలో చదువుకోవడానికి సుమారు 43 లక్షల వరకు రుణాలు తీసుకున్నాను. నెలవారీ ఖర్చుల కోసం వీసా పోగొట్టుకుని జీవితం నాశనం చేసుకోవాడనికి నేను ఏమాత్రం ధైర్యం చేయలేకపోతున్నాను" అని చెప్పారు.

## తెలుగింటి ఉషా చిలుకూరి గురించి తెగ వెతికేస్తున్న అమెరికన్లు..

అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. అమెరికా ఉపాధ్యక్షుడిగా తెలుగింటి అల్లుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. జేడీ వాన్స్ సతీమణి, అమెరికా రెండో మహిళ ఉషా వాన్స్ (ఉషా చిలుకూరి) గురించి ఇప్పుడు అమెరికన్లు నెట్టింట తెగ వెతికేస్తున్నారు. అసలు ఉషా వాన్స్ ఎవరు. ఆమె మతం ఏంటి. ఉషా వాన్స్ పౌరసత్వం సహా ఇతర విషయాల కోసం అమెరికన్లు గూగుల్‌లో సెర్చ్ చేస్తున్నారు.

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఇటీవలె ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన కంటే ముందే అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం జరిగింది. అయితే జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు పక్కనే నిలబడిన ఆయన సతీమణి, భారత సంతతికి చెందిన ఉషా వాన్స్ (ఉషా చిలుకూరి) మొహంలో హావభావాలు.. బాగా వైరల్ అయ్యాయి. తన భర్త అమెరికా ఉపాధ్యక్షుడిగా ప్రమాణం చేస్తుంటే ఉషా వాన్స్.. ముఖకవళికలు అందర్నీ ఆకర్షించాయి. ఈ వీడియో ఇంటర్నేషనల్ మీడియాతోపాటు సోషల్ మీడియాలోనూ తెగ వైరల్ అయింది. దీంతో అసలు ఆమె ఎవరు.. ఉషా వాన్స్ వివరాలు ఏంటి అని అమెరికన్లు.. ఇంటర్నెట్‌లో తెగ శోధిస్తున్నారు. ఇక ఈ పదవికి ఎంపికైన తొలి ఇండియన్ అమెరికన్, హిందూ మహిళగా ఆమె రికార్డుల్లోకి ఎక్కారు.



జేడీ వాన్స్ సతీమణి, భారత సంతతి మహిళ అయిన ఉషా వాన్స్ గురించి తెలుసుకునేందుకు గూగుల్‌లో అమెరికన్లు తెగ వెతికేస్తున్నారు. ఆమె మతం మతం ఏంటి.. ఉషా వాన్స్ పౌరసత్వం ఏంటి అనే పర్సనల్ సమాచారం కోసం సెర్చ్ చేశారు. అమెరికా కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగు అమ్మాయే ఈ ఉషా చిలుకూరి. ఉషా చిలుకూరి పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా ఉంద్రాజవరం మండలంలోని వడ్లూరు గ్రామానికి చెందినవారు. ఉషా చిలుకూరి తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు. 1986లో ఉష చిలుకూరి అమెరికాలోనే జన్మించారు.

యేల్ యూనివర్సిటీ నుంచి హిస్టరీలో బ్యాచిలర్ డిగ్రీ పట్టా పొందిన ఉషా చిలుకూరి.. కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఫిలాసఫీలో మాస్టర్స్ పూర్తి చేశారు. న్యాయ విభాగంలో చాలా కాలం ఆమె పనిచేశారు. అయితే యేల్ లా స్కూల్‌లోనే ఉషా చిలుకూరి, జేడీ వాన్స్ మొదటిసారి కలుసుకున్నారు. ఆ తర్వాత వారి మధ్య ఏర్పడిన స్నేహం ప్రేమగా మారిపోయింది. దీంతో 2014లో జేడీ వాన్స్-ఉషా చిలుకూరి.. కెంటకీలో హిందూ సంప్రదాయంలో పెళ్లి చేసుకున్నారు. జేడీ వాన్స్-ఉషా చిలుకూరి జంటకు ముగ్గురు పిల్లలు. జేడీ వాన్స్ క్రిస్టియన్ మతాన్ని.. ఉషా చిలుకూరి హిందూ మతాన్ని అనుసరిస్తుండటం విశేషం. ఇక తన కెరీర్‌లోని ప్రతీ విషయంలో ఉషా చిలుకూరి అండగా ఉంటుందని జేడీ వాన్స్ ఇప్పటికే స్పష్టం చేశారు.

అయితే తాజాగా అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. వలస వచ్చిన వారికి అమెరికాలో పిల్లలు జన్మిస్తే.. పుట్టిన వారికి సహజంగా లభించే అమెరికా పౌరసత్వాన్ని కల్పించే చట్టాన్ని రద్దు చేశారు. అయితే అమెరికాలోనే పుట్టిన ఉషా చిలుకూరి పౌరసత్వానికి.. ఈ నిర్ణయంతో వచ్చిన ముప్పేమీ లేదు. ఫిబ్రవరి 20వ తేదీ తర్వాత పుట్టిన పిల్లలకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది.

## ట్రంప్ ఆదేశాలను నిలిపేసిన అమెరికా జడ్జి..!



అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టగానే డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. అధికారంలోకి రాగానే జన్మతః లభించే పౌరసత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. దీనికి సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను సైతం జారీ చేశారు. అయితే ట్రంప్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అనేక రాష్ట్రాలు కోర్టుకు వెళ్లాయి. ఈ క్రమంలోనే ట్రంప్ తీసుకొచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ సియాటెల్ కోర్టు.. ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపేసింది.

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే డొనాల్డ్ ట్రంప్ పౌరసత్వం విషయమై కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటి దాకా అమెరికాలో పుట్టిన వారందరికీ జన్మతః పౌరసత్వం వస్తుండగా.. ఇక మీదట అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసా మీద అమెరికా వచ్చిన వారికి పుట్టబోయే పిల్లలకు జన్మతః పౌరసత్వం లభించకుండా చేసే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ఈ ప్రకటనతో అమెరికాలో గ్రీన్ కార్డ్ కోసం, ఆ దేశ పౌరసత్వం కోసం ఎదురు చూస్తోన్న కోట్లాది మందిలో ఆందోళన మొదలైంది.

ఫిబ్రవరి 20 నుంచి జన్మతః పౌరసత్వం రద్దవుతుందని ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లో పేర్కొన్నారు. అయితే ట్రంప్ ఆదేశాలు అమలుకు అనేక అవాంతరాలు తలెత్తే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ట్రంప్ ఆదేశాలు అమల్లోకి రావడానికి రాజ్యాంగ సవరణ చేయాల్సి అవసరం ఉంది. జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌కు వ్యతిరేకంగా ఇప్పటికే అమెరికాలోని 22 రాష్ట్రాలు, పౌర హక్కుల సంఘాలు కోర్టులో దావా వేశాయి.

దీంతో జన్మహక్కు పౌరసత్వాన్ని రద్దు చేసేందుకు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను సియాటిల్ జడ్జి తాత్కాలికంగా అడ్డుకున్నారు. అమెరికా సీనియర్ జిల్లా జడ్జి అయిన జాన్ కోహెనర్.. ట్రంప్ ఆదేశాలను నిలువరించేలా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేశారు. అమెరికాలో జన్మించిన ప్రతి వ్యక్తి అమెరికన్ పౌరుడేనని రాజ్యాంగంలో పేర్కొన్నారన్న ఆయన... ట్రంప్ చర్యలను విమర్శించారు.

"40 ఏళ్ల నా అనుభవంలో.. బెంచ్‌కు సమర్పించిన ప్రశ్న ఇంత స్పష్టంగా ఉన్న మరొక సందర్భం నాకు గుర్తులేదు. ఇది (ట్రంప్ తీసుకొచ్చింది) రాజ్యాంగ విరుద్ధమైన ఉత్తర్వు" అని న్యాయమూర్తి కోహెనర్ వ్యాఖ్యానించారు. డౌన్‌టౌన్ సియాటెల్‌లోని కోర్ట్ రూమ్‌లో మాట్లాడిన కోహెనర్.. అటార్నీ బ్రెట్ షుమేట్ మాట్లాడటం మొదలుపెట్టగానే అడ్డుతగిలారు. మీ దృష్టిలో ట్రంప్ తీసుకొచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ రాజ్యాంగబద్ధమేనా? అని ఆయన అటార్నీని సూటిగా ప్రశ్నించారు. దీనికి షుమాటే బదులిస్తూ.. ఇది కచ్చితంగా రాజ్యాంగబద్ధంగానే ఉందన్నారు. దీనికి జడ్జి బదులిస్తూ.. 'బార్‌లోని ఒక సభ్యుడు ఇది రాజ్యాంగపరమైన ఉత్తర్వు అని నిస్సందేహంగా ఎలా చెప్పగలడో అర్థం చేసుకోవడం నాకు కష్టంగా ఉంది' అన్నారు. ఇది తన మనసును కలచివేసిందన్నారు.

సియాటెల్ జడ్జి ఆదేశాల ప్రకారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 14 రోజులపాటు బ్లాక్ చేయబడుతుంది. ఇదే సమయంలో వాషింగ్టన్, ఇతర ప్రాంతాలలో వ్యాజ్యాలు కొనసాగుతాయి. ఆ తర్వాత కోహెనర్ ప్రిలిమినరీ ఇంజెక్షన్ ఆర్డర్ ఇచ్చేలా పిటిషన్ వేసిన వాషింగ్టన్ కోరుతుంది. దీని వల్ల కేసులు ముందుకు సాగుతున్నప్పుడు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను అమలు చేయకుండా చూడవచ్చు.

# బుట్టబొమ్మ అసహనం



పూజా హెగ్డే ప్రస్తుతం దేవా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే హిందీ మీడియాతో మాట్లాడుతూ కాస్త అసహనం వ్యక్తం చేసింది. సూపర్ స్టార్ చిత్రాల్లో అవకాశం వస్తుండటం అదృష్టంగా భావిస్తున్నారా అంటూ పూజా హెగ్డేని ప్రశ్న అడిగితే.. కస్సుమంది. పదే పదే స్టార్ హీరోలు అంటూ ప్రశ్నలు వేయడంతో అసలు మీ ప్రాబ్లం ఏంటి? అంటూ ఫైర్ అయిపోయింది. సెలెబ్రిటీలు మీడియా ముందుకు వచ్చినప్పుడు ఏదో ఒక కాంట్రవర్సీ చెలరేగుతూనే ఉంటుంది. కొన్ని సార్లు మీడియా నుంచి ఎదురయ్యే ప్రశ్నలకు సెలెబ్రిటీలు అసహనం వ్యక్తం చేస్తుంటారు. ఇంకొందరు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాట వేస్తుంటారు. ఇక పదే పదే ఒకే విషయానికి సంబంధించిన ప్రశ్నలు వస్తే మాత్రం ఇలా పూజా హెగ్డేలా కస్సుమంటారు. తాజాగా ఇలా హిందీ మీడియా ప్రతినిధిపై పూజా హెగ్డే అసహనం వ్యక్తం చేసింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించడం అదృష్టంగా భావిస్తున్నారా అంటూ హృతిక్ రోషన్, సల్మాన్ ఖాన్, రణ్ వీర్ సింగ్, షాహిద్ కపూర్ చిత్రాల గురించి మీడియా ప్రతినిధి అడిగాడు. ఆ చిత్రాలకు తాను అర్హురాలినే అని పూజా హెగ్డే చెప్పుకొచ్చింది. తనను ఆ చిత్రాల్లోకి తీసుకునేందుకు దర్శకనిర్మాతలకు వారి వారి కారణాలుంటాయని తెలిపింది. ఏదైనా సరే అవకాశం వచ్చినప్పుడు దానికి న్యాయం చేయాలనేది ముఖ్యమని చెప్పింది.

అలా చేస్తే అదృష్టం వరించినట్టే అని తాను అనుకుంటానని పూజా హెగ్డే చెప్పింది. తన జీవితంలోనూ అదే జరిగిందని తాను భావిస్తానని పూజా హెగ్డే చెప్పింది. ఒక వేళ అదృష్టం వల్లే తనకు అవకాశాలు వచ్చాయని అనుకున్నా కూడా తనకేమీ అభ్యంతరం లేదని, అలానే అనుకోండని కౌంటర్లు వేసింది. మీరు సినిమాల్ని ఎలా సెలెక్ట్ చేసుకుంటారు..? స్టార్ హీరోల సినిమాలు అయితేనే చేస్తారా? అని అడిగితే పూజా హెగ్డే ఫైర్ అయిపోయింది. అలా పదే పదే స్టార్ హీరోలు అని మెన్షన్ చేసి ప్రశ్నలు వేస్తుండటంతో.. అసలు మీ బాధ ఏంటి? అని అడిగేసింది. దీంతో ఆ టాపిక్‌ను డైవర్ట్ చేస్తూ వాతావరణాన్ని కూల్ చేసేందుకు షాహిద్ కపూర్ జోకులు వేశాడు. దేవా సినిమాకు గొప్ప టాక్ ఏమీ రాలేదన్న సంగతి తెలిసిందే.

# నాని కోసం మరోసారి...



శ్రీకాంత్ ఓదెల ప్రస్తుతం నానితో ఓ సినిమాను చేస్తున్నాడు. ప్యారడైజ్ మూవీతో శ్రీకాంత్ ఓదెల మరోసారి రచ్చ చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలో ఈ మూవీకి అనిరుధ్‌ను తీసుకుంటున్నారని ఇది వరకు రూమర్లు వచ్చాయి. ఇప్పుడు ఆ రూమర్లనే నిజం చేశారు. అనిరుధ్ సంగీత సారథ్యంలో నాని మరోసారి అందరినీ మెప్పించేందుకు రెడీ అవుతున్నాడు. గ్యాంగ్ లీడర్, జెర్సీలతో నాని అనిరుధ్ కాంబోకి క్రేజ్ పెరిగిందన్న సంగతి తెలిసిందే.



నాని, అనిరుధ్ అంటే అందరికీ గ్యాంగ్ లీడర్, జెర్సీ సినిమాలు గుర్తుకు వస్తాయి. అందులో నాని కోసం అనిరుధ్ ఇచ్చిన మెలోడీ పాటలు శ్రోతల్ని ఎంతగా ఆకట్టుకున్నాయో అందరికీ తెలిసిందే. నాని, అనిరుధ్ కాంబోకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఇక శ్రీకాంత్ ఓదెలతో నాని చేస్తున్న రెండో ప్రాజెక్ట్ కోసం అనిరుధ్‌ను తీసుకోవాలి అంటూ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. ప్యారడైజ్ ప్రాజెక్ట్ కోసం అనిరుధ్ లాక్ అయ్యాడంటూ రూమర్లు కూడా వచ్చాయి.

ఇక ప్యారడైజ్ కోసం అనిరుధ్‌ను రంగంలోకి దించామని యూనిట్ అధికారికంగా ప్రకటించింది. అంతే కాకుండా ప్యారడైజ్ ప్రపంచాన్ని చూపించే క్రమంలో ఓ గ్లింప్స్‌ను కూడా రెడీ చేస్తున్నారట. ఆ గ్లింప్స్‌లో నాని, అనిరుధ్ కాంబో సత్తా ఏంటో చూపించేలా ఎన్నో హై మూమెంట్స్ ఉంటాయని తెలుస్తోంది. ఈ గ్లింప్స్‌ను శ్రీకాంత్ ఓదెల నెక్స్ట్ లెవెల్లో ప్లాన్ చేశాడని, అద్భుతంగా ఉండబోతోందని అంటున్నారు.

ప్రస్తుతం నాని హిట్ 3 సినిమాను ఫినిష్ చేసే పనిలో పడ్డాడు. ఆ తరువాత ప్యారడైజ్ మూవీ మీదకు పూర్తిగా షిఫ్ట్ అవుతాడు. శ్రీకాంత్ ఓదెల పూర్తి ఫోకస్ అయితే ప్రస్తుతం ప్యారడైజ్ మీదే ఉందన్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ తరువాత శ్రీకాంత్ ఓదెల తన ఫుల్ కాన్సన్‌ట్రేషన్ చిరు మూవీ మీద పెట్టబోతోన్నాడు. ఇప్పటికే చిరు ఓదెల ప్రాజెక్ట్ మీద ఏర్పడిన అంచనాలు అందరికీ తెలిసిందే. బ్లడ్ బాత్ చేయించేలా ఈ సినిమా ఉండబోతోందని ఆ పోస్టర్లను చూస్తేనే తెలుస్తుంది.

శ్రీకాంత్ ఓదెలకు మంచి మ్యూజిక్ టేస్ట్ ఉందని దసరా మూవీని చూస్తేనే తెలుస్తుంది. పాటలైనా, ఆర్ఆర్ అయినా కూడా తన మార్క్ ఉండేలా చూసుకున్నాడు శ్రీకాంత్ ఓదెల. మరి ఈ ప్యారడైజ్ మూవీకి ఎలాంటి అవుట్ పుట్‌ను అనిరుధ్ నుంచి రాబట్టుకుంటాడో చూడాలి. అసలే నాని అంటే అనిరుధ్ మంచి మెలోడీస్ ఇస్తుంటాడని టాక్. ఈ సారి ఎలాంటి ఆల్బమ్ వస్తుందో చూడాలి.

# తాళిబొట్టు ఎక్కడ?





కీర్తి సురేష్ పెళ్లి తరువాత వెంటనే బేబీ జాన్ మూవీ ప్రమోషన్స్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ ప్రమోషన్స్‌లో కీర్తి సురేష్ కాస్త బోల్డ్ దుస్తుల్లోనే కనిపించింది. కానీ ఆమె మంగళసూత్రం హైలెట్ అయ్యేలానే క్యాస్టూమ్స్‌ను ప్రిపేర్ చేసుకుంది. తాళి బొట్టు తీయకుండా అలానే పెట్టుకుందని, మన ఆచారాల్ని పాటిస్తోందంటూ కీర్తి సురేష్ మీద ప్రశంసలు కురిపించారంతా. తాజాగా ఆమె వదిలిన ఫోటోల మీద కొందరు తెలిసీ తెలియకుండా ట్రోలింగ్ చేస్తున్నారు.

కీర్తి సురేష్ ప్రస్తుతం ఫ్యామిలీ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తోంది. బేబీ జాన్ అంటూ గత డిసెంబర్ ఫుల్ బిజీగా ఉండిపోయింది. పెళ్లి టైంలోనే సినిమా ప్రమోషన్స్ కూడా చేయాల్సి వచ్చింది. అటు పెళ్లి పనులు, ఇటు సినిమా పనుల్ని కవర్ చేసింది కీర్తి సురేష్. అయితే ఎంత కష్టపడ్డా కూడా తగిన ప్రతిఫలం అయితే రాలేదు. బేబీ జాన్ అంటూ బాలీవుడ్‌లో గ్రాండ్‌గా అడుగు పెట్టాలని కీర్తి సురేష్ చూసింది. కానీ ఆమె డెబ్యూ సినిమా అక్కడ డిజాస్టర్‌గా మారింది. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా కీర్తి సురేష్ తాళిబొట్టుతో కనిపించి అందరినీ మెప్పించింది. బోల్డ్ అవతారంలో ఉన్నా కూడా, సినిమా ప్రమోషన్స్‌లోనూ తాళి బొట్టు తీయలేదని, మన ట్రెడిషన్‌ను బాగానే ఫాలో అవుతోందంటూ కీర్తి సురేష్ మీద అంతా ప్రశంసలు కురిపించారు. అయితే తాజాగా కీర్తి సురేష్ వదిలిన ఫోటోలు చూసి కొందరు షాక్ అవుతున్నారు. కీర్తి సురేష్ తాజాగా వదిలిన ఫోటోల్లో తాళి బొట్టు కనిపించలేదు. దీంతో మంగళసూత్రం ఏది? అప్పుడే తీసేశావా? అంటూ ట్రోలింగ్ చేస్తున్నారు. కానీ అవి మెహెందీ ఈవెంట్ ఫోటోలని, పెళ్లికి ముందు దిగిన ఫోటోలని తెలుసుకోలేకపోతోన్నారు. కీర్తి సురేష్ తన చిన్న నాటి స్నేహితుడు ఆంటోని తట్టేల్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ విషయాన్ని రీసెంట్‌గానే కీర్తి సురేష్ చెప్పింది. ఇక ఓసారి ఆంటోని బర్త్ డేకు దళపతి విజయ్‌ను సీక్రెట్‌గా పిలిచి సర్ ప్రైజ్ చేసిందట. అదే ఆంటోనికి తాను ఇచ్చిన బెస్ట్ సర్ ప్రైజ్, బెస్ట్ గిఫ్ట్ అని కీర్తి సురేష్ చెబుతుంటుంది.



# పేరు మార్చుకుంటా అనలేదు..

నాగ చైతన్య, సాయి పల్లవి తండేల్ మూవీ నుంచి ఇప్పటి వరకు వచ్చిన కంటెంట్ ఎలా ఉందో అందరూ చూశారు. ఓ అందమైన ప్రేమ కథను చూడబోతోన్నామని అందరికీ ఓ క్లారిటీ వచ్చింది. బుజ్జి తల్లి, హైలెస్సా పాటల్ని చూస్తుంటే ఈ కథలో ఎంత డెప్త్ ఉందో అర్థమై పోతోంది. ఇక ఈ మూవీ ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంటోంది. అల్లు అరవింద్ సైతం తనకు వీలైనంత ప్రమోట్ చేస్తున్నాడు.

చెన్నై, ముంబైలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్లకు అల్లు అరవింద్ వెళ్లాడు. చెన్నై, ముంబైల్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లతో అల్లు అరవింద్ కూడా మాట్లాడాడు. చెన్నైలో కార్తీ వచ్చి తండేల్ ట్రైలర్‌ను రిలీజ్ చేస్తే.. ముంబైలో ఆమిర్ ఖాన్ వచ్చిన నాగ చైతన్యకు సపోర్ట్ చేశాడు. ఇక ఈ తండేల్ గురించి చందూ మొండేటి ముందు నుంచీ కూడా హైప్ ఎక్కిస్తున్నాడు. ఇది నిజంగా జరిగిన కథ అని, అందుకే శ్రీకాకుళం వెళ్లి రియల్ ఇన్సిడెంట్‌లకు సంబంధించిన మరిన్ని విషయాల్ని కనుక్కోవడం, అక్కడ మనుషులతో కలిసి తిరిగి మరింత లోతుగా తెలుసుకున్నామని చెబుతున్నాడు. తండేల్ కథలో పాకిస్తాన్ ఎపిసోడ్ దాదాపుగా 20 నిమిషాలు ఉంటుందని అంటున్నారు. ఇక ఈ మూవీ చూసిన తరువాత ఎవరు గొప్పగా నటించారు.. సాయి పల్లవా? నాగ చైతన్యనా? అనే చర్చలు మాత్రం కచ్చితంగా వస్తాయట. నాగ చైతన్యకు ఇది కెరీర్ బెస్ట్ పర్ఫామెన్స్ అవుతుందని అంటున్నాడు. ఇక ఈ మూవీని ప్రేమికులు మాత్రం కచ్చితంగా రిపీటెడ్‌గా చూస్తారని చందూ మొండేటి చాలా నమ్మకంతో చెబుతున్నాడు. హిట్ కాకపోతే తాను పేరు మార్చుకుంటాను అని అనలేదు.. ప్రేమికులు ఈ మూవీని రిపీటెడ్‌గా చూస్తారని, చూడకపోతే పేరు మార్చుకుంటాను అని చందూ మొండేటి అంటున్నాడు. మరి నిజంగానే రియల్ లవర్స్ రీల్ లవర్స్‌ను చూసి మురిసి పోతారేమో చూడాలి. తండేల్ మాత్రం ఫుల్ పాజిటివ్ బజ్‌తో థియేటర్లోకి రాబోతోంది.



# అంటోంది మిమ్మల్నే రాజు గారు..



సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు పెట్టిన బడ్జెట్, వచ్చిన టాక్, రికార్డులు క్రియేట్ చేస్తున్న కలెక్షన్లు అందరికీ తెలిసిందే. వంద పెడితే.. రెండొందలు, మూడొందలు వచ్చే రేంజ్‌లో సంక్రాంతికి వస్తున్నాం సినిమా లాభాల్ని తెచ్చి పెడుతోంది. ఇప్పటికే ఈ మూవీకి 300 కోట్ల గ్రాస్ వచ్చింది. ఈ సంక్రాంతికి నిజమైన సక్సెస్ సాధించింది ఈ మూవీనే. మిగతా రెండు చిత్రాల్లో ఒకటి తీవ్ర నష్టాల్ని తెచ్చి పెడితే ఇంకోటి అలా మొత్తానికి గట్టెక్కించేసింది. దిల్ రాజు ఎప్పుడూ భారీ బడ్జెట్ అంటూ ప్రయోగాలు చేయలేదు. లిమిటెడ్ బడ్జెట్‌లో కొత్త వారితో సినిమాలు చేసిన ప్రతీ సారి బ్లాక్ బస్టర్లు అందుకున్నాడు. ఎప్పుడైతే కథను పక్కన పెట్టి కాంబినేషన్ల వెనకాల దిల్ రాజు పరిగెత్తడం మొదలు పెట్టాడో అప్పుడే డౌన్ ఫాల్ స్టార్ట్ అయింది. గత కొన్నేళ్లలో దిల్ రాజు నుంచి సరైన హిట్ రాలేదు. దిల్ రాజుకి ఆడియెన్స్ పల్స్ పట్టుకోవడంలో పస తగ్గిందని అంతా అనుకుంటూ ఉన్నారు. ఇక దిల్ రాజు చేసిన మొదటి ప్రయోగం గేమ్ ఛేంజర్. భారీ బడ్జెట్ అంటూ శంకర్, రామ్ చరణ్ కాంబోతో దిల్ రాజు ప్రయోగం చేశాడు. అయితే ఇందులో దిల్ రాజుకి నష్టపోయింది ఏమీ లేదని సమాచారం. ఆ సినిమా మొత్తానికి జీ స్టూడియోస్ ఖర్చు పెట్టిందట. పైగా ప్రొడక్షన్ చేసి ఇచ్చినందుకు దిల్ రాజుకే తిరిగి జీ స్టూడియోస్ చెల్లించిందట. అయితే దిల్ రాజు ఇక్కడ కథను కాకుండా కాంబోని నమ్ముకున్నాడు. శంకర్, రామ్ చరణ్ క్రేజీ కాంబినేషన్‌తో మరింత లాభాలు తెచ్చుకుందామని అనుకున్నాడు. కానీ చివరకు సినిమా తేడా కొట్టేసింది.

ఇక ఇదే సంక్రాంతికి దిల్ రాజు సంక్రాంతికి వస్తున్నాం రిలీజ్ చేశాడు. గేమ్ ఛేంజర్ వల్ల డిస్ట్రిబ్యూటర్లకు వచ్చిన నష్టాల్ని ఈ సినిమాతో కవర్ చేసినట్టుగా అయింది. డిస్ట్రిబ్యూటర్లంతా కలిసి ఇంత సంతోషంగా ఉండటం, ఇలా బయటకు వచ్చి మీడియాతో మాట్లాడటం, డిస్ట్రిబ్యూటర్లే సినిమా టీంకు సక్సెస్ సెలెబ్రేట్ చేయడం ఇదే మొదటి సారి. ఈ క్రమంలో వెస్ట్ డిస్ట్రిబ్యూటర్ ఎల్వీఆర్ మాట్లాడిన మాటలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

కాంబినేషన్ కాదు.. బడ్జెట్ కాదు.. కంటెంట్ ముఖ్యమని, కంటెంట్ ఉంటేనే జనాలు చూస్తారని.. ఎంత బడ్జెట్ పెట్టారన్నది జనాలు పట్టించుకోరు అన్నట్టుగా ఎల్వీఆర్ మాట్లాడుతూ ఉంటే.. వెనకాల దిల్ రాజు పగలబడి నవ్వుతున్నాడు. అలా అంటోంది దిల్ రాజునే అయినా.. దిల్ రాజు నవ్వుతూ కవర్ చేసినట్టుగా అనిపిస్తోంది. తన ముందే నిల్చుని తనపైనే కౌంటర్లు వేస్తున్నా.. ఏం చేయలేక నవ్వుతూ ఉన్నాడంటూ దిల్ రాజు మీద నెటిజన్లు ట్రోలింగ్ చేస్తున్నారు. తిడుతోంది మిమ్మల్నే కదా.. మీరే కదా ఇష్టమొచ్చిన బడ్జెట్ పెట్టేసుకుని సినిమాలు తీస్తున్నారు.. మిమ్మల్నే అంటున్నా.. మీరు మాత్రం అలా పగలబడి ఎందుకు నవ్వుతున్నారు అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ మూవీని చూసి ఎంజాయ్ చేశామని ఒప్పుకుంటాం.. కానీ దీన్ని కంటెంట్ ఉన్న సినిమాకి ఓ ఉదాహరణగా చెప్పడం మాత్రం కాస్త జోక్‌గా, నవ్వు లాటగా అనిపిస్తోంది.

# డిస్ట్రిబ్యూటర్ మాటల అర్థమిదేనా?

డిస్ట్రిబ్యూటర్ల పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. నష్టాలు వచ్చినా కూడా బయటకు చెప్పుకోలేని దుస్థితిలో ఉంటారు. ప్రొడక్షన్ కంపెనీలో, హీరో సైడ్ నుంచే డిస్ట్రిబ్యూటర్లకు ఒత్తిడి కామన్‌గానే ఉంటుంది. అందుకే పెద్ద సినిమాలు హిట్ అని చెప్పుకున్నా కూడా కింది స్థాయిలో డిస్ట్రిబ్యూటర్లకు మాత్రం భారీ నష్టాల్ని మిగిల్చేస్తుంటుంది. అలా తాజాగా వెస్ట్ డిస్ట్రిబ్యూటర్ ఎల్వీఆర్ తాజాగా మాట్లాడిన మాటలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

సంక్రాంతి సీజన్‌లో రిలీజ్ అయిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాకి అదిరిపోయే టాక్‌తో పాటు, బ్లాక్ బస్టర్ కలెక్షన్లు వచ్చాయి. ఈ మూవీకి ఇప్పటికే 300 కోట్లకు పైగా గ్రాస్ వచ్చింది. ఈ లెక్కలు మాత్రం నిజం అన్నట్టుగా డిస్ట్రిబ్యూటర్లంతా కూడా మీడియా ముందుకు వచ్చారు. అసలు లెక్కల్ని డిస్ట్రిబ్యూటర్లు ఎప్పుడూ బయటపెట్టరు. వారికి నష్టాలు వచ్చినా బయటకు చెప్పుకోలేని పరిస్థితి ఉంటుంది. సినిమా పోస్టర్ల మీద వందల, వేల కోట్లు కనిపిస్తాయి. కానీ డిస్ట్రిబ్యూటర్ ఖాతాల్లో మాత్రం నష్టాలే మిగులుతాయి.

కానీ సంక్రాంతికి వస్తున్నాం సినిమాని కొన్న ప్రతీ ఒక్క డిస్ట్రిబ్యూటర్ జేబులు నిండిపోయాయి. విపరీతమైన లాభాల్ని గడిస్తున్నారు. దీంతో ధైర్యంగా మీడియా ముందుకు వచ్చారు. డిస్ట్రిబ్యూటర్ గ్రాటిట్యూడ్ ఈవెంట్ అంటూ మొదటి సారిగా డిస్ట్రిబ్యూటర్ల మీడియా ముందుకు వచ్చి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ క్రమంలో మీడియా నుంచి ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఆ ఆన్సర్లను విశ్లేషిస్తూ గత కొన్నేళ్లుగా డిస్ట్రిబ్యూటర్లు నష్టపోతూనే ఉన్నారని అర్థం అవుతోంది.

# కండీషన్ పెట్టడం వల్లే అవకాశాలు వదులుకున్నా



నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు చిత్రాల రిలీజ్ కోసం ఎంతగానో ఎదురుచూస్తోంది. హరి హర వీరమల్లు, ప్రభాస్ రాజా సాబ్ సినిమాల్లో నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈ రెండు చిత్రాలు వాయిదా పడుతూనే వస్తున్నాయి. మొత్తానికి ఇదే ఏడాది ఈ రెండు సినిమాలు రిలీజ్ అయ్యే అవకాశాలు మాత్రం ఉన్నాయి. తాజాగా ఈ చిత్రాల గురించి నిధి అగర్వాల్ మీడియాతో పంచుకుంది.

నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు సినిమాల షూటింగ్‌లతో బిజీగా ఉంది. రాజా సాబ్ షూటింగ్ కంటిన్యూగా జరుగుతోంది. మరో వైపు హరి హర వీరమల్లు షూటింగ్ కాస్త ముందుకు వెనక్కి అన్నట్టుగా సాగుతోంది. ఈ రెండు చిత్రాల కోసం నిధి అగర్వాల్ ఎంతగానో ఎదురుచూస్తోంది. తాజాగా మీడియాతో నిధి అగర్వాల్ మాట్లాడుతూ తన సినీ ప్రయాణం, పర్సనల్ విషయాలు అంటూ ఇలా అన్ని విషయాల్ని పంచుకుంది. హైదరబాద్‌లో పుట్టానని, బెంగళూరులో స్థిర పడ్డామని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది.

సినిమాల్లోకి వెళ్తాను అని ఇంట్లో చెబితే ముందుగా చదువుకో అని చెప్పారట. అలా చదువులు పూర్తయ్యాక ముంబైకి వెళ్లి సినిమా ప్రయత్నాలు మొదలు పెట్టింది. అలా చాలా ఆడిషన్స్ కూడా ఇచ్చింది. ఎన్నో ప్రొడక్షన్ కంపెనీలు అవకాశాలు ఇవ్వకుండా తిప్పించుకున్నాయని, ఆ టైంలో ఎంతో బాధపడ్డానని నిధి అగర్వాల్ తెలిపింది. అలా చివరకు మున్నా మైఖేల్ సినిమాలో అవకాశం వచ్చింది. అది చూసే తనకు సవ్యసాచిలో అవకాశం వచ్చిందట. హీరో మూవీనే తనకు చివరి చిత్రమని, ఆ తరువాత చాలా రోజులు సినిమాలు లేకుండా పోయాయట. కరోనా టైంలోనే హరి హర వీరమల్లు సినిమా ఆఫర్ వచ్చిందట. ఆ చిత్రం కంప్లీట్ అయ్యే వరకు ఇంకో సినిమాను చేయకూడదనే కండీషన్ పెట్టారట. అలా ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకోవాల్సి వచ్చిందట. ఇక హరి హర వీరమల్లు పలు మార్లు వాయిదా పడుతూ వచ్చిందట. వాళ్లు ఓకే చెప్పిన తరువాత రాజా సాబ్‌కు సంతకం చేసిందట. తనకు హారర్ మూవీస్ అంటే చాలా భయమని, ఇప్పటికీ ఒంటరిగా ఆ సినిమాల్ని చూడలేనని చెప్పుకొచ్చింది. అలా తనలా భయపడే వాళ్లు మ్మాత్రం కచ్చితంగా ఫ్యామిలీతో పాటే రాజా సాబ్ సినిమాను చూడమని సలహా ఇచ్చింది. ఇక తనకు మణిరత్నం సఖి చాలా ఇష్టమని, ఆ సినిమాను లెక్క పెట్టలేనన్ని సార్లు చూశానని చెప్పుకొచ్చింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,